# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 28 మార్చి 2025


### పండుగల సందర్భంగా

## బెంగళూరుకు ప్రత్యేక బస్సులు

**బద్వేల్ అర్బన్ ,మార్చి 27, ప్రభాతవార్త**

ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా ప్రయాణీకుల సౌకర్యార్థం బద్వేలు ఆర్టీసీ డిపో వారు బెంగళూరు నుండి బద్వేలు కు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేసినట్లు ఆర్టిసి డీ ఎం నిరంజన్ గురువారం తెలిపారు . ఈ స్పెషల్ సర్వీసులు 29.3.2025 వ తేది శనివారం రాత్రి బెంగళూర్ నుండి 22.55 గంటలకు కు(సర్వీస్ 94175,) రిజర్వేషన్ సౌకర్యం కల్పించారు. అలాగే.రెగ్యులర్ సర్వీసెస్ 22.45 (సర్వీస్ 6208),23. 30(సర్వీస్ 6238) మరియు తేది 29.3.25 శనివారం తెల్లవా రి 04.30 కు(సర్వీస్ .6204) 05.30 కు(సర్వీస్ వ్ని.6206) కూడా బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ నుండి రిజర్వేషన్ చేసుకొనే సౌకర్యం కల్పించ బడినది. కాబట్టి బెంగళూరు నుండి బద్వేలు కు రిజర్వేషన్ కావలసిన వారు పైన తెలుపబడిన సమయాలలో బద్వేల్ రిజర్వేషన్ కౌంటర్ లో రిజర్వేషన్ చేసుకో వచ్చు. త్వరపడండి. రిజర్వేషన్ కౌంటర్ నెంబర్ 8886090136 భాస్కర్ . (ఫోన్ పే నెంబర్ కూడా ఇదే. ) ఇంటి వద్ద నుండే ఫోన్ పే ద్వారా కూడా రిజర్వేషన్ చేసుకోండి. వాట్స ప్ లో టికెట్ పంపుతారు. ఈ అవకాశాన్ని బద్వేల్ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9959225779 నెంబర్ ను సంప్రదించాలన్నారు

## అర్జీదారుల సమస్యలను అక్కడికక్కడే

**రాయచోటి, మార్చి 27 ప్రభాత వార్త**

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కు ప్రజలు అధిక సంఖ్యల హాజరై పలు సమస్యలపై అర్జీలు సమర్పించారు. బాధితుల సమస్యలను మంత్రి ఓపికగా విని అక్కడికక్కడే వారి సమస్యలు పరిష్కరించడం జరిగింది. ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా బాధితుల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడంతో ప్రజలు మంత్రికు కృతజ్ఞతలు తెలిపారు.



# నీతి, నిజాయితీకి కట్టుబడి ఉంటుంది

**రాయచోటి, మార్చి 27 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీకి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నీతి నిజాయితీకి కట్టుబడి ఉంటుందని ఎక్కడ అశాంతికి తావివ్వని పార్టీ తెలుగుదేశం పార్టీ అని మంత్రి తెలిపారు. కడప ఉమ్మడి జిల్లాలో జరిగిన జడ్పీ చైర్మన్ ఎన్నికలలో మా పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి జోక్యం చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో జడ్పీ చైర్మన్ ఎన్నిక జరిగేందుకు సహకరించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో గత ముఖ్యమంత్రిగా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగకుండా రౌడీయిజం, పోలీస్ ఇజంతో అప్పట్లో రాష్ట్రంలోని స్థానిక సంస్థలన్నీ అస్తగతం చేసుకోవడం జరిగిందన్నారు. కానీ తెలుగుదేశం పార్టీ ఏర్పడి తొమ్మిది నెలలు అయిందని మేము ఎక్కడ కూడా మున్సిపల్ చైర్మన్ గానీ, జడ్పీ చైర్మన్ గానీ, ఎంపీపీ లను దించడానికి మా నాయకత్వం గానీ... మేము గాని ముందుకు రావడం లేదన్నారు. ఎందుకంటే ఈ ప్రభుత్వంలో ఎక్కడ కూడా ఆ శాంతికి చోటు ఉండదన్నారు. డప ఉమ్మడి జిల్లాలో జడ్పీ చైర్మన్ గా వైసీపీ అభ్యర్థి ఎన్నిక కావడంతో వారు ఏదో గొప్ప ఘనకార్యం చేసినట్లు హడావిడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 50 జెడ్పిటిసి లు రాజీనామా చేసి ఎన్నికలకు వస్తే ఈ జిల్లాలో ఎవరు గెలుస్తారో అందరూ అర్థం చేసుకోవాలి. అంతేగాని వాళ్ల కుర్చీల కోసం కొట్లాడుకోవడం టిడిపి పై యుద్ధం చేసి జెడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకున్నామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాబోయే ఒకటి, ఒకటిన్నర సంవత్సరాలలో స్థానిక సంస్థలకు ఎన్నికలు వస్తాయని కూటమి



ప్రభుత్వం ఎంత మంది మెజార్టీ ఎమ్మెల్యేలతో అధికారంలోకి వచ్చిందో అదే విధంగా మళ్లీ ప్రతి ఎన్నికలలో విజయాలకు అవకాశం ఉంటుందని మంత్రివర్యులు తెలిపారు.

## ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా ముత్యాల రామగోవింద రెడ్డి

### ప్రమాణ స్వీకారం చేపించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్..



**కడప కార్పొరేషన్, మార్చి 27 ప్రభాతవార్త:**

కడప జిల్లా జడ్పీ చైర్మన్‌గా వైయస్సార్సీపీ బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యులు రామ గోవిందరెడ్డి ఎన్నికయ్యారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎన్నిక ప్రత్యేక సమావేశం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి నేతృత్వంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ ఓబులమ్మ ఉన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పదవికి అభ్యర్థిని ప్రతిపాదించాలని జెడ్పీటీసీ సభ్యులను కోరడంతో పోరుమామిళ్ల జడ్పిటిసి సభ్యులు ముత్యాల ప్రసాద్ చెన్నయ్య, వేముల జడ్పీటీసీ కోకటం వెంకట బయపురెడ్డిలు బి. మఠం జెడ్పీటీసీ సభ్యులు ముత్యాల రామగోవింద రెడ్డి పేరును ప్రతిపాదించడంతో పాటు ఆయన అభ్యర్థిత్వాన్ని బలపరిచారు. ఏ ఒక్క అభ్యర్థి పేరును కూడా ప్రాదేశిక సభ్యులు ప్రతిపాదించకపోవడం, వైఎస్ఆర్సీపికి చెందిన ప్రాదేశిక సభ్యుల కోరం కూడా సరిపడా ఉండడంతో బి.మఠం మండలానికి చెందిన ముత్యాల రామ గోవిందా రెడ్డిని వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా జిల్లా ఎన్నికల అధికారి ప్రకటించడం జరిగింది. అనంతరం వైఎస్ఆర్ జిల్లా పరిషత్ చైర్మన్‌గా ముత్యాల రామ గోవింద రెడ్డితో జిల్లా కలెక్టర్ ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అమలులో వున్న శాసనం, రాజ్యాంగం పట్ల శ్రద్ధతో స్వీకరించ బోవు బాధ్యతలను సత్యనిష్టతో భగవంతుని సాక్షి గా నిర్వహిస్తానని జడ్పీ చైర్మన్ గా ఎన్నికైన ముత్యాల రామ గోవిందరెడ్డితో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ప్రమాణ స్వీకారం చేయించారు. అంతకుముందు ఉదయం 10 గంటలకు బ్రహ్మంగారిమఠం జడ్పిటిసి సభ్యుడు ముత్యాల రామ గోవిందరెడ్డి జడ్పీ సీఈఓ ఓబులమ్మకు నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఆయన వెంట కడప ఎంపీ అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డా. దాసరి సుధా, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్సీలు ఆర్.వి రమేష్ యాదవ్, యంవి. రామచంద్రారెడ్డి, డిసీ గోవింద రెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. జిల్లాలో మొత్తం 50 మంది జెడ్పీటీసీ సభ్యులుండగా ఇందులో పులివెందుల జెడ్పీటీసీ, ఒంటిమిట్ట జెడ్పీటీసీ స్థానాలు ఖాళీ ఏర్పడగా.. ప్రస్తుతం జిల్లా పరిషత్లో 48 మంది జెడ్పీటీసీ సభ్యులున్నారు. వారిలో గోపవరం మండల జెడ్పీటీసీ జయరామిరెడ్డి మాత్రమే తెలుగుదేశం పార్టీ నుంచి ఎన్నికయ్యారు. మిగతా అందరూ వైఎస్సార్సీపీ నుంచి ఎన్నికైన జెడ్పీటీసీ సభ్యులే వుండడంతో జడ్పిటిసి అధ్యక్ష ఎన్నిక లాంఛన ప్రాయంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు, జిల్లా పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు, జడ్పిటిసి సభ్యులు పాల్గొన్నారు.

### నాటకీయ పరిణామాల మధ్య

## ఉప సర్పంచి ఎన్నిక వాయిదా



ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడడంతో బయటికి వెళుతున్న వార్డు సభ్యులు

**ప్రొద్దుటూరు, రూరల్ మార్చి 27, ప్రభాతవార్త**

గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక రసాభాసగా మారింది. దాడులు, తోపులాటల మధ్య ఎన్నిక జరగకపోగా నేటికి వాయిదా పడింది. పూర్తి వివరాల్లోకెళితే... మండలంలోని గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నికకు బుధవారం అధికారులు అన్ని రకాల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి గోపవరం పంచాయతీ కార్యాలయం పోలీసుల ఆధీనంలో వుంది. 11 గంటలకు ఉప ఎన్నిక జరగాల్సి వుండగా అటు టిడిపి, ఇటు వైసీపీ వర్గీయులు వారి వారి వార్డు మెంబర్స్ తో కార్యాలయానికి అర కిలోమీటరు సమీపంలో వున్నారు. కాగా 11 గంటల లోపు వార్డు మెంబర్స్ కార్యాలయంలోకి చేరుకోవాల్సి వుండగా 10.45 కు టిడిపి వార్డు మెంబర్స్ కార్యాలయంలోకి చేరుకున్నారు. వైసీపీ వార్డు మెంబర్స్ లో వార్డు మెంబర్ రాఘవ రెడ్డి కార్యాలయంలోకి చేరుకునే సమయంలో టిడిపి వర్గీయులు అడ్డుకొని దాడికి యత్నించగా పోలీసులు అక్కడికి చేరుకొని అడ్డగించడంతో రాఘవ రెడ్డి పంచాయతీ కార్యాలయం లోకి వెళ్లారు. మరో వైసీపీ సభ్యుడు పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. తెదేపా కు చెందిన 6 మంది సభ్యులు కార్యాలయంలో వున్నారు. వైసీపీ వార్డు మెంబర్స్ ఇద్దరే చేరుకోగా 12.30 గంటల తర్వాత ఎన్నిక నేటికి వాయిదా వేస్తున్నట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. కాగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డీఎస్పీ పుతి భావన, సిఐలు బాలమద్దిలేటి, రామకృష్ణారెడ్డి, గోవింద రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

### ఏప్రిల్ 1 నుంచి జనవిజ్ఞాన వేదిక

## ఉచిత పాలీసెట్ కోచింగ్

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 27 ప్రభాత వార్త:**

పాలీసెట్ 2025 ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ను ఇవ్వనున్నట్లు జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తవ్వా సురేష్, జిల్లా గౌరవ సలహాదారులు గోపినాథరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సునీతలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు ఫ్రీ పాలీసెట్ పోస్టర్ ను జెవివి కార్యాలయం నందు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థులు ఉచిత పాలీసెట్ కోచింగ్ ను నందిని క్లాత్ మార్కెట్లో గల జెవివి ఆఫీస్ నందు ఉదయం 8 గం. ల నుండి సాయంత్రం 6 గం. ల వరకు ఉంటుందని, కోచింగ్ తీసుకోదలచిన వారు 9705333305 కు ఫోన్ చేసి రిజిస్టర్ చేసుకోవలసిందిగా పేర్కొన్నారు. పాలీసెట్ 2025 పరీక్ష ఏప్రిల్ 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర సాంకేతిక విద్య శిక్షణా మండలి నిర్వహిస్తోందని తెలిపారు. ఏప్రిల్ 15 వరకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు ఉందని వారు తెలియజేసారు. గత సంవత్సరం ఇచ్చిన ఉచిత పాలీసెట్ కోచింగ్ లో 406, 2094, 4460, 5372, 5567, 7217, 9108 ర్యాంకులతో పాటు ఎన్నో మంచి ర్యాంకులు సాధించారని తెలిపారు. అదే క్రమంలో ఈ సంవత్సరం కూడా కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలియజేసారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జెవివి జిల్లా నాయకులు నంగా రాజేష్, బిసి సంక్షేమ సంఘం జనరల్ సెక్రటరీ వెంకటకృష్ణ యాదవ్, పుల్లయ్య, వైవి బ్రహ్మయ్య, జెవివి విద్యార్థులు రాకేష్, శివమ్మ, గాయత్రి, అయేషా పాల్గొన్నారు.



## రాష్ట్రానికి 5 క్రిటికల్ కేర్ బ్లాక్‌లు మంజూరు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కృషి అభినందనీయం.**

**ఒక్కో యూనిట్ కు 23 కోట్ల 75 లక్షలు.**

**మొత్తం 118 కోట్ల 75 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ**

**రాబోవు రోజుల్లో మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి**

**రాయచోటి మార్చి 27 ప్రభాతవార్త**



ప్రధానమంత్రి ఆయుష్మన్ భారత్ హెల్త్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్ పథకంలో భాగంగా రాష్ట్రానికి 5 క్రిటికల్ కేర్ బ్లాక్ లు మంజూరు కావడం హర్షనేయం అన్నారు బిజెపి రాష్ట్ర మేధావుల విభాగపు సభ్యుడు పాల గారి శ్రీనివాస్ కుమార్ రాజు. ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలోని వంద పడకల ఆసుపత్రిలో ఐసీయూ మరియు క్రిటికల్ కేర్ యూనిట్ను కేటాయించడానికి ప్రత్యేక చొరవ చూపించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమారి యాదవ్ కృషి జిల్లా వాసులలో ఎప్పటికీ గుర్తుంది పోతుందని ఆయన తెలిపారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో జాతీయ రహదారికి దగ్గరలో ఉన్నటువంటి వంద పడకల ఆసుపత్రిలో కేంద్ర ప్రభుత్వం జారీ చేసినటువంటి ఐసీయూ మరియు క్రిటికల్కేర్ యూనిట్ వల్ల జిల్లా వాసులు మెరుగైన చికిత్సల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా రాయచోటి పట్టణంలోనే మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని అన్నారుప్రభుత్వ ఆసుపత్రుల వివరాలు రాయచోటి ఏరియా ఆసుపత్రి (అన్నమయ్య జిల్లా)చీరాల ఏరియా ఆసుపత్రి (బాపట్ల జిల్లా).పాలకొండ ఏరియా ఆసుపత్రి (పార్వతీపురం మన్యం జిల్లా)భీమవరం ఏరియా ఆసుపత్రి (పశ్చిమ గోదావరి జిల్లా) .రంగరాయ మెడికల్ కళాశాల, (కాకినాడ జిల్లా)50 ఐసియు బెడ్స్ క్రిటికల్ కేర్ విభాగాలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.

# అన్నమయ్యలో ఉపాధి ఎక్కడ..?

**దశాబ్దాలుగా ఆదుకుంటున్న కువైట్**

**నిరుద్యోగ యువత చలో చెన్నై, బెంగళూరు, హైదరాబాద్**

**అతీగతీ లేని సాగునీటి వనరులు**

**కొట్టుకుపోయిన అన్నమయ్య కొట్టుకుపోయినట్టేనా?**

**గాలేరు నగరికి మోక్షం ఎప్పుడు?**

జిల్లాల విభజన జరిగింది.. మౌలిక సదుపాయాల కల్పన మొదలు ఉపాధి, సాగునీటి వనరులు మరిచారు.. అలాంటి జిల్లాల్లో అన్నమయ్య జిల్లా మొదటి స్థానంలో ఉంది.. ఇక్కడి అన్నమయ్య, ఫించా జలాశయాలు కొట్టుకుపోయినా పునరుద్ధరణ హామీలకే పరిమితమైంది.. దశాబ్దాల నుండి గాలేరు నగరి జలాశయం అతీ గతీ లేదు.. వ్యవసాయానికి వర్షాలే ఆధారమయ్యాయి.. సాగునీటి వనరులు కరువై రైతులు, పారిశ్రామిక అభివృద్ధి లేక కార్మికులు దశాబ్దాలుగా గల్ఫ్ దేశమైన కువైట్ కు బానిసలుగా వెళ్లే దుస్థితి.. ఇక నిరుద్యోగ యువత ఉపాధికి హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర మహా నగరాలకు వెళ్లక తప్పనిసరి పరిస్థితి..

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

చారిత్రాత్మక విశేషాల సమాహారం అన్నమయ్య జిల్లా. పుణ్యపురుషులకు, కవులకు, పుణ్య చరితకు పుట్టినిల్లు ఈ జిల్లా. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ఎర్రచందనం వృక్ష సంపదకు, బరైటీస్ ఖనిజ నిక్షేపాలకు నిలయంగా విరాజిల్లుతున్నది. మామిడి, అరటి, బొప్పాయి, నిమ్మ తదితర పండ్లను దేశంలోని వివిధ నగరాలకు అందిస్తున్న జిల్లా. అయినా ఇక్కడ ఉపాధి కరువు. ఉన్న అన్నమయ్య జలాశయం కొట్టుకుపోయి జలాశయం కింద ఉన్న 22 వేల ఎకరాల అయకట్టు బీడుగా ఉండక తప్పనిసరి పరిస్థితి. ఇదే బాటలో ఫించా జలాశయం. కనీసం గాలేరు నగరి ప్రాజెక్టు అందుబాటులోకి వచ్చి ఉన్నా ఇక్కడ ఆయకట్టు రైతులకు వర్షాలతో పని లేకుండా సాగునీరు అంది ఉండేది. అయితే గాలేరు నగరి ప్రాజెక్టు అందుబాటులోకి తెచ్చే విషయంలో దశాబ్దాలుగా హామీలతోనే కప్పిపెడుతూ వస్తున్నారు. కనీసం ఇక్కడ లభించే పండ్ల తోటలు, ఎర్ర చందనం వృక్ష సంపద, బరైటీస్ ఖనిజ నిక్షేపాలు ఆధారంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు వీలున్నా ఆ దిశలో కృషి లేదు. ఇక్కడి ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తిన చందానా పట్టించుకోని కారణంగా ఇక ఉపాధి అవకాశాలు పూర్తిగా మృగ్యమయ్యాయి. దీంతో విధి లేక సాగునీరు లేక రైతులు, పనులు లేక కార్మికులు గల్ఫ్ దేశాలైన కువైట్, సౌదీ అరేబియా, కత్తర్ తదితర దేశాలకు దశాబ్దాలుగా బానిసలుగా వివిధ పనుల నిమిత్తం వలస వెళుతున్నారు. ఇక నిరుద్యోగ యువత ఉద్యోగ నిమిత్తం హైదరాబాద్, చెన్నై, బెంగళూరు తదితర నగరాలకు వెళ్లి ఉపాధి చూసుకుంటున్నారు. దశాబ్దాలు గడుస్తున్నది. ఇక్కడి దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి ఇక్కడి ప్రజాప్రతినిధుల కృషి నామమాత్రంగా ఉంది. శాసనసభ్యుల మొదలు పార్లమెంట్ సభ్యుల వరకు పరిష్కరించాల్సిన అనేక సమస్యలు మూలన పడి ఉన్నాయి. రైల్వే పరంగా దశాబ్దాలుగా సమస్యలు కోకొల్లలు. ఇక చారిత్రాత్మక చరిత్ర ఆధారంగా ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశాలను కూడా ఇక్కడి ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలు అందుకుంటున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయం మొదలు, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పై 32 వేల సంకీర్తన అర్చన చేసిన అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక, పరశురాముని మాతృ హత్యా పాతకాన్ని రూపుమాపిన శైవ క్షేత్రం గా విలాజిలుతున్న అత్తిరాల, 11వ శతాబ్దం నాటి నందలూరు శ్రీ స్వామినాథ స్వామి దేవాలయం, బౌద్ధారామాలకు నిలయంగా, రాయచోటి శ్రీ వీర భద్ర స్వామి దేవాలయం, రాతి వృత్తాలకు




పేరెన్నికగా, సంతాన క్షేత్రంగా విరాజిల్లుతున్న రెడ్డెమ్మ కోన, మదనపల్లి వద్ద హార్స్లీ హిల్స్ లాంటి వాటిని ఆధ్యాత్మిక పర్యాటక ప్రదేశాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. అలాగే ఔషధ మొక్కలకే కాకుండా ఎర్రచందనం వృక్ష సంపదకు నిలయంగా ఉన్న అటవీ ప్రాంతం, ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బరైటీస్ కనిజ నిక్షేపాలు, పండ్ల తోటల ఆధారంగా పారిశ్రామికంగా అభివృద్ధి చేసి వేల మందికి ఉపాధి కల్పించే అవకాశాలను పూర్తి నిర్లక్ష్యంగా ఇక్కడి ప్రజా ప్రతినిధులు వదిలేస్తున్నారు. అన్ని అవకాశాలు ఉండి అల్లుడి నోట్లో శని చందాన అన్నమయ్య జిల్లాలో ఉపాధి పూర్తిగా కరువైంది. రానున్న రోజుల్లో పరిస్థితులు ఇలాగే కొనసాగితే జిల్లాలో యువత ఉపాధికి వలసలు పోతూ పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కనుక ఇక్కడి ప్రజాప్రతినిధులు కన్నులు తెరచి ఇక్కడ లభించే వృక్ష, ఖనిజ సంపద ఆధారంగా పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాల్సి ఉంది. అలాగే చారిత్రాత్మక విశేషాలతో నిండి ఉన్నందున ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే ప్రక్రియకు శ్రీకారం చుట్టాల్సి ఉంది. ఎందుకంటే అన్నమయ్య జన్మస్థలం తాళ్లపాక, రాష్ట్ర ప్రభుత్వం చే శ్రీరామనవమి లాంచనాలు అందుకుంటున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామాలయాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ అధినేతలతో పాటు తిరుమల తిరుపతి దేవస్థానం హామీలను గుప్పించి ఉంది. కనుక ప్రభుత్వంపై, తిరుమల తిరుపతి దేవస్థానం పై ఇక్కడ ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తీసుకు రావాల్సి ఉంది. అలాగే పరిశ్రమల ఏర్పాటుపై ప్రభుత్వం కూడా శ్రద్ధతో ఉన్నందున తగినంత కృషి చేస్తే జిల్లాకు పరిశ్రమలు వచ్చేందుకు అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, టాలీవుడ్ నటుడు కిరణ్ అబ్బవరం, తమిళనటి బిందు మాధవి, తత్వవేత్త జిడ్డు కృష్ణమూర్తి తదితర ప్రముఖుల జిల్లా. అలాగే ఇక్కడి పెన్నా, చెయ్యేరు నదుల్లో భూగర్భ జలాలు పుష్కలంగా ఉన్నట్లు నిపుణులు తెలుపుతున్నందున ఎత్తిపోతల పథకాల ద్వారా ఇక్కడి ఆయకట్టు రైతులను ఆదుకోవాల్సి ఉంది. గాలేరు నగరి ప్రాజెక్టును అందుబాటులోకి తేగలిగితే ఇక్కడ ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకునేందుకు వర్షాధారం పై ఆధారపడే పరిస్థితులు తప్పుతాయి. తద్వారా ఉపాధి అవకాశాలు జిల్లాలో మెరుగవుతాయి. ఇప్పటికైనా అన్నమయ్య జిల్లా పై రాష్ట్ర ప్రభుత్వం కరుణ చూపి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

### ప్రజాభిప్రాయ సేకరణలో

## ఏకాభిప్రాయానికి వచ్చిన దాల్మియా సిమెంటు

**జమ్మలమడుగు, మార్చి 27, ప్రభాతవార్త:**

ఏపీలోని వైఎస్ఆర్ జిల్లాలో దాల్మియా సిమెంటు ఇంటిగ్రేటెడ్ సిమెంటు ప్లాంట్ ప్రతిపాదిత విస్తరణ మరియు సున్నపురాయి మైనింగ్ కార్యకలాపాల కోసం జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో లేవనెత్తిన కీలక సమస్యలను పరిష్కరించడానికి దాల్మియా సిమెంటు (భారత్‌లిమిటెడ్) ఏపీ కాలుష్య నియంత్రణ బోర్డు (ఏపీపీసీబీ) మరియు స్థానిక గ్రామ ప్రతినిధులు చేసిన త్రైపాక్షిక ప్రయత్నంలో ఏకాభిప్రాయానికి వచ్చారు. ఈ చర్యలలో భాగంగా కాలుష్యం, గృహ నష్టం, ఆరోగ్య ప్రభావాలు, వ్యవసాయ భూమికి జరిగే నష్టం మరియు నీటి కాలుష్యానికి సంబంధించిన ఆందోళనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ పరిశీలనలో కనుగొన్న, ప్రతిపాదిత పరిష్కారాలను వివరించే రోజుల్లోపు సమర్పించాలని అంగీకరించారు. రూ.3వేల కోట్ల పెట్టుబడితో చేపట్టనున్న ప్రతిపాదిత విస్తరణ ఈ ప్రాంత ఆర్థిక వృద్ధికి గణనీయంగా దోహదపడుతుందని స్థానిక సమాజానికి 2500 కంటే ఎక్కువ ప్రత్యక్ష మరియు పరోక్ష ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందని భావిస్తున్నారు. వైఎస్ఆర్ జిల్లాలోని నవాబ్‌పేట మరియు తలమంచిపట్నం లైమ్ స్టోన్ గని గ్రామాల పరిధిలో జరిగే ఈ మైనింగ్ విస్తరణ ప్రాజెక్టు, ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తూనే పెరుగుతున్న సిమెంటు డిమాండ్‌ను తీర్చడానికి లైమ్ స్టోన్ ఉత్పత్తిని పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. అదనంగా చిన్నకొమెర్ల, దుగ్గన్నపల్లి గ్రామాల్లో వేస్ట్ హీట్ రికవరీ సిస్టం అభివృద్ధితో కొత్త క్లింకరైజేషన్‌లైన్, సిమెంట్ గ్రైండింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక చేశారు. ఇది జిల్లా పారిశ్రామిక రంగాన్ని మరింత బలోపేతం చేయనుంది. ఈ ప్రాజెక్టు మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు నైపుణ్య అభివృద్ధిని మెరుగుపరచడంతో పాటు ఈ ప్రాంతం మొత్తం సామాజిక ఆర్థిక పురోగతిని మెరుగుపరచనుంది. దాల్మియా సిమెంటు పారదర్శకత మరియు న్యాయమైన పరిహారానికి హామీ ఇచ్చింది. ఇదే సమయంలో పర్యావరణ పరిరక్షణ సమ్మిళిత అభివృద్ధికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. ఈ ప్రాంతంలో దీర్ఘకాలిక పరివర్తనను ముందుకు తతీసుకెళ్లడానికి మరియు జీవనోపాధిని, జీవన ప్రమాణాలను పెంచడానికి కంపెనీ స్థానిక సంఘాలు ప్రభుత్వ సంస్థలతో సన్నిహితంగా పనిచేయడం కొనసాగించనుంది.



## కె.రెడ్డివారిపల్లెలో రీసర్వే ముమ్మరం

కలికిరి, మార్చి 27, ప్రభాతవార్త:



కలికిరి పంచాయతీ కె.రెడ్డివారిపల్లె గ్రామంలో రీ సర్వే కలికిరి మండల తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పర్యవేక్షణలో ముమ్మరంగా జరుగుతోంది. కలికిరి రెడ్డివారిపల్లె గ్రామంలో 3170 ఎకరాలు భూమి ఉండగా గురువారం నాటికి 2395 ఎకరాలు రీ సర్వే పూర్తయినట్లు తహసీల్దార్ తెలిపారు. మిగిలిన ఎకరాలు రీ సర్వే చేయాల్సి ఉందని అది కూడా త్వరలో పూర్తి చేయనున్నట్లు ఆమె తెలిపారు. గ్రామంలో రెవెన్యూ సిబ్బంది 4 బృందాలుగా ఏర్పడి రైతులకు సంబంధించిన భూముల్లో పర్యటిస్తూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా రైతుల సమక్షంలోనే రీ సర్వే చేస్తున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సర్వేలో కలికిరి మండలం సర్వేయర్ రెడ్డప్ప, సచివాలయం వీఆర్వోలు, సచివాలయం సర్వేయర్లు పాల్గొన్నారు. కె.రెడ్డివారిపల్లెలో రీ సర్వే పూర్తి కాగానే మర్రికుంటపల్లె పంచాయతీలో రీ సర్వే ప్రారంభించనున్నట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. మర్రికుంటపల్లె పంచాయతీకి చెందిన రైతులు తమ భూములకు చెందిన రికార్డులు సిద్ధం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

## ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమ ప్రారంభం

జమ్మలమడుగు, మార్చి 27, ప్రభాతవార్త:

బీసీ కార్పొరేషన్ మరియు ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం (టైలరింగ్) సెంటర్ ఎంపీడీవో సభాభవనం నందు జమ్మలమడుగు నియోజకవర్గం ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మెన్ కలిసిన మాజీ ఏపీఐఐసీ డైరెక్టర్...

ఖాజీపేట, మార్చి 27, ప్రభాతవార్త:



బుధవారం నాడు జరిగిన జడ్పీ చైర్మెన్ ఎన్నికలో ముత్యాల రామగోవింద రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రామగోవింద రెడ్డి నివాసంలో ఏపీఐఐసి మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి తన అనుచరులతో కలిసి అభినందనలు తెలియజేశారు. జడ్పీ చైర్మెన్‌ని కలిసిన వారిలో ఖాజీపేట సర్పంచుల సంఘం అధ్యక్షులు రావుల పల్లి సర్పంచ్ పైడేల శివరామిరెడ్డి, ఆంజనేయ కొట్టాలు సర్పంచ్ గోపిరెడ్డి పెద్దిరెడ్డి, ఎంపీటీసీ జంగిటి శివప్రసాద్, చంద్రశేఖర్ రెడ్డి, వైకాపా నాయకులు కొత్తపేట గోపాల్ రెడ్డి, త్రిపురవరం సుబ్బారెడ్డి, అమరేశ్వర రెడ్డి, ముత్తులూరుపాడు బాబు, రహ్మత్ ఖాన్ పల్లి లక్ష్మిరెడ్డి, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ మూలే శ్రీనాధ రెడ్డి, గుమ్మా సుబ్బారెడ్డిలు ఉన్నారు.

## లారీ బోల్తా...ఒకరి మృతి

ఖాజీపేట, మార్చి 27, ప్రభాతవార్త:

ఖాజీపేటలో లారీ బోల్తా పడి ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం తెల్లవారుజామున జరిగింది. వివరాల్లోకి వెళితే నరసరావు పేట నుండి మదనపల్లెకు పశువుల దానాతో వెళుతున్న లారీ ఖాజీపేట సమీపంలోని కడప-కర్నూల్ నేషనల్ హైవే మీద యశ్వంత్ బ్రిడ్జి సమీపంలో రోడ్డు మధ్యలో గల డివైడర్‌ను ఎక్కించి బోల్తా పడింది. దీంతో ప్రొద్దుటూరుకు చెందిన డ్రైవర్ దూదేకుల మాబు సాహెబ్(47) బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందారు. ఈయనకు భార్య ఒక కొడుకు ఉన్నారు. రంజాన్ సమీపిస్తున్న రోజుల్లో తన భర్త మృతి చెందడంతో ఆమె కన్నీరు మున్నీరుగా విలపించడం అందరిని కలిచివేసింది. మృతుని భార్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మోహన్ తెలిపారు.

## ఉప సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

దువ్వూరు, మార్చి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఇడమడక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక గురువారం ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి, ఈఓపిఆర్డి హరికృష్ణ తెలిపారు. ఇడమడక గ్రామపంచాయతీ ఉప సర్పంచ్‌గా ఉన్న వెంకట శివ రాజీనామా చేయడంతో ఆ స్థానంలో ఉప సర్పంచ్‌ను ఎన్నుకునేందుకు గాను రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఎన్నిక నిర్వహించామన్నారు. ఈఎన్నికలో సర్పంచ్‌తో పాటు వార్డు మెంబర్లు పాల్గొని ముద్దం లక్ష్మీదేవిని ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఉప సర్పంచ్‌గా ఎన్నికైన ముద్దం లక్ష్మీదేవికి ధృవీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తాటి శ్రీనివాసులు, వెంకటరమణ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

దువ్వూరు, మార్చి 27, ప్రభాతవార్త:



గ్రామాలలోని ప్రజలు తమ ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని చిన్నసింగన పల్లె గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో తడి చెత్త, పొడి చెత్తపై వివరించారు. వీటిని సేకరించి సంపద సృష్టి కేంద్రాలకు పంపాలన్నారు. అలాగే గ్రామంలో మంచినీటి సమస్యపై ఆరా తీశారు. గ్రామంలో సక్రమంగా లేదని గ్రామ సమీపంలోనే రోడ్లపైన ఉదయాన్నే మల విసర్జన చేస్తున్నారని వాటిని మానుకొని మరుగుదొడ్ల వినియోగించుకోవాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పాల్గొన్నారు.

### వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడుగా మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

గాలివీడు, మార్చి 27(ప్రభాతవార్త):

వైఎస్ఆర్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడుగా మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డిని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద విశ్వాసంతో మండల అధ్యక్ష పదవికి ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కారకులైన వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండల కన్వీనర్‌గా పార్టీకి అందించిన సేవలను గుర్తుకు చేసుకుంటూ అదే ఉత్సాహంతో మండల అధ్యక్షుడి పదవికి వన్నె తెచ్చేలా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో వైసీపీ అధికారంలోకి తీసుకురావడానికి నిత్యం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## పేద ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ

పులివెందుల రూరల్, మార్చి 27, ప్రభాతవార్త :

పులివెందుల లోని చెన్నారెడ్డి కాలనీ మసీదు లో నివసిస్తున్న దాదాపు వంద పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శశికాంత్ రెడ్డి రంజాన్ తోఫా పంపిణీ చేశారు, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, మాజీ చైర్మెన్ చిన్నప్ప, కోడి రమణ, నూరుల్లా ల చేతుల మీదుగా పేదలకు తోఫా అందించారు. కార్యక్రమం లో ముస్లిం మతపెద్దలు, వై.ఎస్.ఆర్.సీపీ నాయకులు నిరంజన్ రెడ్డి ఖాదర్ , షఫీ తదితరులు పాల్గొని శశికాంత్ రెడ్డి సేవా భావాన్ని కొనియాడారు.



## ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్

మదనపల్లె, మార్చి 27 ప్రభాతవార్త :



క్రైస్తవ బోదకులు పణగల ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం కార్యాలయంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ రెండురోజుల క్రితం రాజమండ్రిలో క్రైస్తవ బోధకులు ప్రవీణ్ మృతి చెందిన ఘటనపై అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. క్రైస్తవ మత ప్రచారం చేస్తున్నాడనే కారణం తోనే కొంతమంది దుండగులు ఆయన మృతికి కారకులయ్యారన్నారు. ప్రవీణ్ మృతి చెందిన ప్రాంతాన్ని పరిశీలించినా అనేక అనుమానాలు వ్యక్తం అవుతాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమగ్ర విచారణ జరిపించాలని విచారణ వ్యక్తం చేశారు. క్రిష్టియన్ మైనార్టీలకు సిపిఎం అండగా ఉంటుందన్నారు.

## ఇంటిస్థలం మంజూరు చేస్తాం

మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె, మార్చి 27 ప్రభాతవార్త :



నివాళులర్పిస్తున్న దృశ్యం

వైసిపి నేతల చేతిలో హత్యకు గురైన టిడిపి కార్యకర్త రామక్రిష్ణ కుటుంబసభ్యులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉంటుందని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం ఉమ్మడి చిత్తూరుజిల్లా పుంగనూరు మండలం క్రిష్ణాపురంలో జరిగిన రామక్రిష్ణ కర్మక్రియల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ మదనపల్లె సమీపంలోని వలసపల్లె వద్ద రామక్రిష్ణ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఇంటిస్థలం మంజూరు చేసి ఇళ్ళు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వారికి ప్రభుత్వం తరపున అనేక సహాయ సహకారాలు ఉంటాయన్నారు. వైసిపి ఆగడాలు అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటరీ టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె. వెంకటేష్, రాటకొండ మధుబాబు, రఘుపతినాయుడు, షంషీర్, నాదేళ్ళ శివప్రసాద్‌లు పాల్గొన్నారు.

## లేవుట్లలో రెవెన్యూ అధికారులు పరిశీలన



లబ్దిదారులతో మాట్లాడుతున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 27 ప్రభాతవార్త :

మదనపల్లె అర్బన్, రూరల్ మండలంలో హౌసింగ్ లేవుట్లను రెవెన్యూ అధికారులు గత నాలుగురోజులుగా పరిశీలనచేస్తున్నారు. పోతబోలు, కోళ్ళబైలు, వైఎస్ఆర్ కాలనీ లేవుట్లలో నిర్మాణ పనుల్లో ఉన్న ఇండ్లను పరిశీలిస్తున్నారు. తహశీల్దార్ ధనాంజనేయులు ఆధ్వర్యంలో ఆర్‌ఐలు, విఆర్‌ఓలు ఇండ్లను పరిశీలిస్తున్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టని వారికి ప్రభుత్వం అదనంగా రూ.50వేలు అందజేస్తున్నట్లు తెలిపారు. లబ్దిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వం అందిస్తున్న అదనపు నిధులను సద్వినియోగంచేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌ఐ శేషాద్రిరావు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## పీలేరు న్యాయవాదుల సంఘం ఎన్నిక ప్రశాంతం

పీలేరు మార్చి 27 ప్రభాతవార్త :



పీలేరు న్యాయవాదుల సంఘం ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది. స్థానిక వార్ అసోసియేషన్ కు ఈనెల 17న నామినేషన్లు జరిగాయి. అలాగే 20వ తేదీన సంఘం కోశాధికారిగా పి. షౌకత్ అలీ, సంయుక్త కార్యదర్శిగా వై. నాగసుధాకర్ రెడ్డి, క్రీడా విభాగం కార్యదర్శిగా ఎస్. నిరంజన్ కుమార్, గ్రంథాలయ కార్యదర్శిగా పూజారి ఎల్లప్ప లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవుల కోసం ఇద్దరేసి పోటీ పడుతుండడంతో పోలింగ్ అనివార్యమైంది. దీంతో టి. నిరంజన్ ఎన్నికల చీఫ్ గా వ్యవహరిస్తూ గురువారం న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. బార్ అసోసియేషన్ లో మొత్తం 76 మంది సభ్యులుండగా వారిలో 74 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో అధ్యక్ష స్థానానికి పోటీ చేసిన బిసి పురుషోత్తం రెడ్డికి 45 ఓట్లు, ఎస్ఎండి రఫీ అన్సారీకి 27 ఓట్లు పోలయ్యాయి. అదేవిధంగా ఉపాధిక్ష పదవికి పోటీ చేసిన కె. రామస్వామి రెడ్డికి 42 ఓట్లు, తెనాలి రామ సుబ్రమణ్యంకు 29 ఓట్లు దక్కాయి. ప్రధాన కార్యదర్శిగా పోటీ చేసిన ఆర్. చంద్రశేఖర్ కు 46 ఓట్లు, ఏ. నరసింహా రెడ్డికి 26 ఓట్లు లభించాయి. కొత్తగా ఎన్నికైన వారికి న్యాయమేదుల సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోసాల అభివృద్ధికి ఆర్థిక సాయం

పీలేరు మార్చి 27 ప్రభాతవార్త:

ఇతరులకు సహాయం చేయడం అలవర్చుకోవాలి తమకున్న దాంట్లో వంట ఇతరులకు పేదలకు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని తాసిల్దార్ అన్నారు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన అనంతరం పీలేరు ఇందిరమ్మ కాలనీలో మయూరినాద్ ఆధ్వర్యంలో నడుస్తున్న గోశాలను అభివృద్ధి చేసేందుకు 1,00 116 లు అందజేశారని తమకున్న దాంట్లో ఇతరులకు సహాయం చేయడంలో మనసుకు సంతృప్తి కలిగిస్తున్నదని తహసిల్దార్ భీమేశ్వరరావు అన్నారు.



## రాహుల్ కు మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం

వేంపల్లి, మార్చి 27, ప్రభాతవార్త :



లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం అన్యాయం, అప్రజాస్వామికం అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. గత వారం రోజులుగా లోక్ సభలో రాహుల్ గాంధీ మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం ఇవ్వకపోవడం, బుధవారం రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా స్పీకర్ సభను వాయిదా వేసి వెళ్ళిపోయినందుకు గాను గురువారం వేంపల్లి లో కాంగ్రెస్ నాయకులు నల్ల జెండాలతో, నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర గల పార్టీ అన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ పాలకులను తరిమికొట్టి దేశానికి స్వాతంత్రం తెచ్చిన పార్టీ అని తెలిపారు. నవ భారత నిర్మాణం లో ప్రముఖ పాత్ర వహించిన పార్టీ అన్నారు. దేశం లో ప్రజాస్వామ్యాన్ని, లౌకిక వాదాన్ని పరిరక్షించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. ప్రస్తుతం లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష హోదా కలిగిన పార్టీ.99 మంది లోక్ సభ సభ్యులు వున్న పార్టీ అని, అటువంటి ప్రధాన ప్రతిపక్ష హోదా కలిగిన కాంగ్రెస్ పార్టీ కి లోక్ సభలో నాయకుడు రాహుల్ గాంధీ 6సార్లు లీశి అయ్యారు, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారని తెలిపారు. అటువంటి నాయకుడు రాహుల్ గాంధీ కి స్పీకర్ మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. ప్రతిపక్ష నాయకుడుగా నిరుద్యోగం, అధిక ధరలు, అప్పులు, రైతాంగ సమస్యలు, కుంభ మేళా మృతులు , భారతీయులకు అమెరికా అధికారులు బేడీలు వేయడం తదితర అంశాల పై మాట్లాడవలసిన అవసరముందని, అందుకు అవకాశం ఇవ్వకపోవడం అప్రజాస్వామికం అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా రాహుల్ గాంధీ కి మాట్లాడే అవకాశం స్పీకర్ ఇవ్వాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ మాన్యువల్



మైదుకూరు, మార్చి 27, ప్రభాతవార్త:

క్రెడిట్ లైవ్లీహుడ్ యాక్షన్ ప్లాన్ ఎన్యుమరేటర్స్ కు శిక్షణా కార్యక్రమము 2025, 26 సంవత్సరానికి సంబంధించి శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కుటుంబ జీవనో పాధులు పెంపొందించుకోవడం, మరియు జీవనో పాధుల కార్యక్రమాలను సంవత్సర కాలంలో కావలసిన ఆదాయ మార్గాలను సంవత్సర కాలంలో కావలసిన రుణాలను ఈ యాక్షన్ ప్లాన్ ద్వారా ఎన్యుమరేటర్స్ 5 సంఘాలకు శిక్షణ ఇచ్చి, యాప్ నందు నమోదు చేయాల్సివున్నది. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ 10 తేదీ లోపు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, నీలకంఠారెడ్డి, ధనుంజయ, జయరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ప్రేమ జంట

మదనపల్లెక్రైమ్, మార్చ్ 27 ప్రభాతవార్త.

పురుగులమందు తాగి ప్రేమ జంట ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన ఘటన మదనపల్లె పట్టణంలో బుధవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ములకలచెరువు మండలం మద్దినాయునిపల్లెకు చెందిన కిరణ్ (29), పెద్దమండ్యం మండలానికి చెందిన బాలిక (16) కొంతకాలంగాప్రేమించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఇద్దరూ రెండు రోజుల క్రితం ఇంట్లో నుంచి పారి పోయారు. దీంతో యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదుచేశారు. దీంతో బాలిక కోసం గాలిస్తుండగా కిరణ్ తీసుకెళ్లినట్లు తేలింది. పోలీసులు కిరణ్ గురించి విచారణ చేస్తుండగా అతను బాలికతో కలసి బెంగళూరుకు వెళ్లేందుకు మదనపల్లె పట్టణంలోని బెంగళూరు బస్టాండులో ఉన్నట్లు పెద్దమండ్యం పోలీసులు తెలుసుకున్నారు. దీంతో పోలీసులు మదనపల్లెకు చేరుకుని బెంగళూరు బస్టాండుకు వచ్చారు. పోలీసులు రావడాన్ని గుర్తించిన ప్రేమికులు ఇద్దరు తమతో పాటు ముందుగానే తెచ్చుకున్న పురుగుమందు తాగి ఆత్మహత్యకు యత్నించారు. పోలీసులు వారిని తమ వాహనంలోనే మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో కిరణ్ పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం మదనపల్లెలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. బాలికను తిరుపతి కివైద్యులు తరలించారు. రెండో పట్టణ పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

## ఆర్థిక భరోసాను కల్పించడమే లక్ష్యం

ముద్దనూరు, మార్చి 27, ప్రభాతవార్త:



గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గురువారం పట్టణ పరిధిలోని జిల్లా సమైక్య కార్యాలయ భవనం నందు విజయవాడ సెర్ప్ శిక్షణ సంస్థ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకటేశ్వరరావు సమక్షంలో గ్రామ వివో ఏ, మహిళా సంఘాల యానిమేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ఏపిఎం ఇబ్రహీం తెలిపారు. గ్రామాలలోని పేద మహిళలను గుర్తించి, వారికి కావాల్సిన జీవనోపాదులపై శిక్షణ కార్యక్రమం లో వివరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ ఈ ఆర్ పి ప్రాజెక్ట్ మేనేజర్ నీలకంఠారెడ్డి, డిపిఎం లావణ్య,పెద్దమోడియం ఎపిఎం సుబ్బయ్య, గ్రామ వివోఏలు, మహిళా సంఘాల యానిమేటర్లు పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయండి

పీలేరు మార్చి 27 ప్రభాతవార్త:



లబ్ధిదారులతో మాట్లాడుతున్న దృశ్యం

ఇండ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సాంబశివయ్య సూచించారు. మండలంలోని బాటవారిపల్లి పంచాయతీ సచివాలయం పరిధిలో ఉన్న మాదిగ పల్లి వద్ద నిర్మిస్తున్న హౌసింగ్ లేఅవుట్‌ను పరిశీలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన నిరుపేదలకు గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అదనంగా 50 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మంజూరైన 50వేల రూపాయలను దుర్వినియోగం చేసుకోకుండా, గృహ నిర్మాణాలకు వినియోగించుకుని ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని సూచించామన్నారు.అదేవిధంగా ఈ 50 వేల రూపాయలు లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. హౌసింగ్ సిబ్బంది దీనిని దృష్టిలో ఉంచుకొని ఇండ్ల నిర్మాణాలను చేపట్టేందుకు వారికి సహకరించి నిర్మించేలా చర్యలు తీసుకోవాలని సూచించినట్టు తెలిపారు.అనంతరం ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం ఏర్పాటు చేసుకొని తగు సూచనలు సలహాలు ఇచ్చినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ నాగముని నాయక్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ చరిస్మాంజలి, లబ్ధిదారులు పాల్గొన్నట్లు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో షబ్ ఏ ఖదర్ ప్రార్థనలు

సిద్దవటం, మార్చి 27, ప్రభాతవార్త:

ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే రంజాన్ మాసంలో వచ్చే షబ్ ఏ ఖదర్‌కు ఎంతో ప్రత్యేక స్థానం ఉంది. అలాంటి వేడుకలను గురువారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ముస్లింలు మసీదులకు రంగులు, విద్యుత్తు దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. అంతేకాక ఉపవాసాలు విరమించేందుకు ప్రత్యేకంగా ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా మజీద్‌ల ఇమాంలు మాట్లాడుతూ పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన ఆ రాత్రిలోనే దేవదూతలు భూమిపైకి దిగి వస్తారనేది ముస్లింల ప్రగాఢ విశ్వాసమని ఆ సమయంలో ప్రార్థనలు చేస్తే వెయ్యి రాత్రుల పుణ్య ఫలం లభిస్తుందనే నమ్మకంతో రాత్రంతా మసీదుల్లోనే జాగరణ చేస్తూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## అంగన్వాడి కేంద్రంలో చిన్నపిల్లలకుమెరుగైన విద్య

బ్రహ్మంగారిమఠం మార్చి 27 ప్రభాతవార్త :



మండలంలోని పంచాయతీల వారీగా గ్రామాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు అక్షరాభ్యాసం నేర్పించే విషయంలో అంగన్వాడి కార్యకర్తలు తమ వంతు కృషి ఎంతో ఉందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడి కేంద్రాలకు ప్రత్యేకంగా ఐదు రకాల అభివృద్ధి మానసిక శరీరక భాష సామాజిక సౌందర్యం ద్వారా పిల్లలకు చైతన్యం అక్షర అభ్యాసాన్నిపరిజ్ఞానం మెరుగుపరిచే విధంగా చూడాలని జీరో నుండి ఆరు,మూడు సంవత్సరాలు పిల్లలకు నవచేతన్ ద్వారా ఐదురకాల అభివృద్ధి గురించి అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణలు ఇవ్వడం జరిగిందని వారు ప్రాజెక్టు అధికారి సిడిపిఓ, సావిత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి సూపర్వైజర్లు శారద ప్రత్యూష వారు మాట్లాడుతూ ఈ మూడు రోజులు పాటు శిక్షణలకు ప్రాజెక్టు అధికారి సిడిపిఓ, సావిత్రి శిక్షణ తరగతులకు హాజరై ప్రతిరోజు అంగన్వాడి కార్యకర్తలకు పలు సూచనలు సలహాలను అందించడం జరిగిందని ఆమెకు కూడా ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ప్రత్యేకంగా,ట్రైనింగ్ కోఆర్డినేటర్ వరలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు 40 గంటల శిక్షణ

కడప లీగల్, మార్చి 27, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యాయ సేవాసదన్ కడప నందు 4వ రోజు గురువారం మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యవర్తుల ప్రతిబింబాలు, నిర్వహణ మరియు వ్యూహాలు, అంచనా వ్యూహాలు, లెటరల్ థింకింగ్, మధ్యవర్తిత్వం అనేది ఒక ప్రక్రియ. ఇది వివాదాలను పరిష్కరిస్తున్న మంచి పద్ధతి. ఇది ఖర్చు మరియు సమయాన్ని ఆదా చేస్తుందన్నారు. ప్రాథమిక నియమాలు, అభ్యసం, అభ్యాస సూత్రాలు, వయోజన అభ్యాసం, శిక్షణ, మధ్యవర్తిత్వ శిక్షణ, నిర్వహణ పరిష్కారం, పాత్ర పోషించడం, సెక్షన్ 89కి ప్రత్యేక సూచనతో ఏడీఆర్ ఔచిత్యం, పౌర విధాన నియమావళి, 1908, మధ్యవర్తిత్వం మరియు మధ్యవర్తిత్వం ప్రతిఘటన, మధ్యవర్తిత్వం మరియు లోక్ అదాలత్‌కు మధ్య వ్యత్యాసం, ప్రయోజనాల మధ్య వర్తిత్వాలు, పాత్ర పోషించడం-1, కాకస్ మరియు ముగింపు పరిష్కారం, పరిష్కారం కానిది తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పీజీ సురేష్, రీసోర్స్ పర్సన్, ట్రైనర్, కేరళ, జి.జ్యోతి, రీసోర్స్ పర్సన్/ట్రైనర్, కేరళ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌ల విజిట్

కడప లీగల్, మార్చి 27, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్‌లను గురువారం విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన రిజిస్టర్లను పరిశీలించి అనంతరం ప్రసంగిస్తూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలిపారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయం, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ నెంబర్ 15100పై ప్రచారం నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు మండల న్యాయ సమితిని, మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడపను సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపురం, జమ్మలమడుగు, ప్రొద్దుటూరు సబ్ జైలు సూపరింటెండెంట్లు, ప్యానల్ న్యావాదులు, పారా లీగల్ వాలంటరీలు, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.

## పీలేరు మండల కోఆప్షన్ సభ్యుడు ఎన్నిక ఏకగ్రీవం

పీలేరు మార్చి 27 ప్రభాతవార్త :



పీలేరు మండల ప్రజా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి అమర్నాథరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఖాళీగా ఉన్న కోఆప్షన్ సభ్యుడి ఉప ఎన్నిక ప్రశాంతంగా జరిగింది. పీలేరు మండల కోఆప్షన్ సభ్యుడిగా ఉన్న రెడ్డి బాష అనారోగ్యం కారణంగా మృతి చెందాడు. దీంతో మండలానికి జరిగిన కో ఆప్షన్ సభ్యుడి ఉప ఎన్నికలో వైకాపాకు చెందిన షేక్ సయ్యద్ బాషను కోఆప్షన్ సభ్యుడిగా ఎంపిపి కంభం సతీష్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీలు హరిత వెంకటరమణ, ఎన్వి చలపతి, ఎంపిటిసీలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల అధికారి షేక్. సయ్యద్ బాషాకు ధృవీకరణ పత్రం అందచేసి, కోఆప్షన్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో శివశంకర్, మండల పరిషత్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై నిజ నిజాలను నిగ్గు తేల్చాలి

పులివెందుల,మార్చి 27, ప్రభాత వార్త:

ప్రవీణ్ పగడాల మరణం మాకు చాలా దుఃఖాన్ని కలిగించిందని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రవీణ్ మృతిపై నిజా నిజాలను నిగ్గ తేల్చి కారకులైన వారిని కఠినంగా శిక్షించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్మెంట్ సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని జె.సి.ఎం చర్చిలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అలియన్స్ ఫర్ పాస్టర్ డెవలప్మెంట్ ప్రెసిడెంట్ ఆర్.ప్రశాంత్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల మరణం మాకు చాలా దుఃఖాన్ని కలిగించింది వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు దేవుడే ఆదరణ కలిగించాలని ప్రార్థించుచున్నామని తెలిపారు. ప్రవీణ్ యాక్సిడెంట్ వల్ల చనిపోయారని అనుకున్నంతలోనే ఇది కచ్చితంగా హత్య అని , ఉద్దేశపూర్వకంగా ఆయనను చంపడం జరిగిందని అన్నారు అన్నారు. ఈ సంఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకంగా ఒక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేసి విచారణ చేపట్టడం, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ విషయంలో స్పందించడం హర్షించదగ్గ విషయమని తెలిపా ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ బి.ఉదయ్ కిరణ్, సెక్రెటరీ ఓ.దేవరాజు, ట్రెజరర్ జే.కృపా రాజు, జాయింట్ సెక్రెటరీ ఎం.క్రాంతి రాజ్, పాస్టర్ సి.అశోక్, పాస్టర్ కే.డేవిడ్ రాజు పాల్గొన్నారు.


ఆర్.ఓ.సి.నెం : 1394/E1/2020 తేది:27-03-2025

**మదనపల్లె పురపాలక సంఘము**

**ఈ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు**

మదనపల్లె పురపాలక సంఘము నందు క్రింద తెలిపిన పనులకు గాను ఈ-ప్రొక్యూర్మెంటు ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది.

| వ.నం. | నిధులు | టెండర్ ఐ.డి.లుపనుల | అంచనాల మొత్తము |
|---|---|---|---|
| 1. | పురపాలక సాధారణ నిధులు | 793606 & 793630 | రూ.4.80 లక్షలు |
| 2 | | 793619, 793634 & 793635 | రూ.18.73 లక్షలు |

పై పనులకు సంబంధించిన పూర్తి వివరముల కొరకు వారి e procurment market place నందు చూడవలెను మరియు ఆఫీసు పనివేళలలందు సంబంధిత అధికారులను సంప్రదించగలరు.

వరుస నెం.1

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 27.03.2025 : 11:00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 01.04.2025 : 11.00 AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 01.04.2025 : 11.15 AM

వరుస నెం.2

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు మొదలు తేది : 27.03.2025 : 11:00 AM

బిడ్ డాక్యుమెంటు డౌన్ లోడ్ చేసుకొనుటకు చివర తేది : 15.04.2025 : 11.00 AM

బిడ్ డాక్యుమెంటు స్వీకరించుటకు చివర తేది : 15.04.2025 : 11.15 AM

షరతులు :

ఏ కారణము తెలుపకుండా టెండరును పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దపరచుటకు/ నిరాకరించుటకు కమీషనరు వారికి పూర్తి అధికారములు కలవు.

కమీషనరు
మదనపల్లె పురపాలక సంఘము

# మద్యం సేవించి నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 27ప్రభాతవార్త:**

శ్రీకృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు గురువారం కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో మోటార్ బైక్ యాక్సిడెంట్లు ఎక్కువగా జరుగుతున్నాయని ప్రతిరోజు పదుల సంఖ్యలో చనిపోవడం న్యూస్ పేపర్ ద్వారా మీడియా ద్వారా చూస్తున్నామని. దీనంతటికీ కారణం హెల్మెట్ ధరించకపోవడం మద్యం సేవించడం మైనర్లు బైకులు తోలడం వల్ల ఎక్కువ శాతం మంది చనిపోవడం జరుగుతున్నదని ఇది మానవ తప్పిదమే అని. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో కష్టపడి పెద్ద చేసి చదివిస్తే వారు మోటార్ బైకుల్లో ముగ్గురు నలుగురు ఎక్కి ఎలిమెంట్ లేకుండా అతివేగంతో పోవడం వల్ల క్షణాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయన్నారు. ఇందువల్ల వారి కుటుంబాలు అనాధలవుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీకి రాష్ట్ర పోలీస్ అధికారులకు ప్రభుత్వానికి మనవి చేసుకుంటున్నానన్నారు. హెల్మెట్ లేకుండా మద్యం సేవించి డ్రైవర్ లైసెన్స్ లేకుండా నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటే మరణాల సంఖ్యను తగ్గించవచ్చని పోలీసులు ఆర్టిఏ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో, కర్ణాటకలో హెల్మెట్ ధరించడం తప్పనిసరి గా అక్కడి పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారని కర్ణాటకలో బైకులు వెనకాల కూర్చున్న వారికి కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించే విధంగా పోలీస్ వారు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని కానీ మన ఆంధ్రప్రదేశ్ లో ఇంకా అమలు కాకపోవడం చాలా బాధాకరమని ఇప్పటికైనా పోలీస్ అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

## పాలేటి గంగమ్మకు పూజారి విరాళం

**కురబలకోట మార్చి 27 ప్రభాతవార్త**



తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ తల్లి దేవస్థానమునకు పూజారి రమణ 50,116 రూపాయలు విరాళం కురబలకోట మండలం తెట్టు గ్రామం పూజారివారిపల్లి నందు నివసిస్తున్న పూజారి రమణ, వారి భార్య పూజారి వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం, తెట్టు శ్రీ పాలేటి గంగమ్మ తల్లి దేవస్థానమునకు వంటశాల నిర్మాణము కొరకు ఆలయ ధర్మకర్త పూజారి అంజి గారికి 50,116 రూపాయలు విరాళం అందజేశారు. వంటశాల అమ్మవారి భక్తులందరికీ ఉపయోగపడేలా నిర్మించాలని కోరడం జరిగినది. ఈ వంటశాల నందు భక్తాదులందరూ వారి కావలసిన వంటకాలు తయారు చేసుకుని, భోజనశాల నందు వారి బంధువులందరికీ భోజనాలు పెట్టేటందుకు భోజనశాల ఏర్పాటు చేయడం జరుగుతున్నది. పూజారి రమణ, కుమారుడు పూజారి పవన్, కూతురు పూజారి అశ్విని కుటుంబమునకు అమ్మవారి కృపాకటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థిస్తున్నాము.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**తంబళ్లపల్లె మార్చి 27 ప్రభాతవార్త :**



ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో బావిలో పడి మృతి చెందిన విషాదకర సంఘటన తంబళ్లపల్లె మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తంబళ్లపల్లె తూర్పు హరిజనవాడకు చెందిన జి. భరత్ (27) బుధవారం మధ్యాహ్నం తన స్నేహితులతో కలిసి తంబళ్లపల్లె కు సమీపంలోని రేణిమానిబావి వద్ద మద్యం సేవించడానికి వెళ్ళాడు. అనంతరం సాయంత్రం వరకు భరత్ ఇంటికి రాకపోవడంతో కంగారు పడిన జివి రమణ కుటుంబ సభ్యులు ఫోన్ చేసిన ఎత్తకపోవడంతో రాత్రి చుట్టుపక్కల ప్రాంతాలు వెతికి రేణిమాణి బావి వద్ద వెతుకుతుండగా సెల్ ఫోన్ మోగిన శబ్దము వినిపించింది. బావి గట్టున సెల్ ఫోను తోబాటు భరత్ కు చెందిన ఓ చెప్పు కనపడింది. రాత్రిపూట కావడంతో ఇండ్లకు తిరిగి వచ్చారు. గురువారం ఉదయం బావిలో పడిపోయాడేమోనని వెతక సాగారు. సాయంత్రం వరకు వెతికినా బావి లోతు ఎక్కువ ఉండడంతో ప్రయోజనం లేక తిరిగి వచ్చారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో భరత్ మృతదేహం బావిలో తేలినట్లు సమాచారం వచ్చింది. హుటాహుటిన ఎస్సై లోకేష్ రెడ్డి తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని బావిలో నుండి భరత్ మృతదేహాన్ని బయటకు తీయించి అనుమానాస్పద కేసుగా నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. భరత్ మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు ఎస్ఐ లోకేష్ రెడ్డిని కోరారు.

## మీట్స్‌లో ఏఐపై అవగాహన సదస్సు

**కురబలకోట మార్చి 27 ప్రభాతవార్త**



మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్) విభాగం వారు డీప్ లెర్నింగ్ (తి.) ఇన్ అగ్రిటెక్ అండ్ హెల్త్‌కేర్ అనే అంశం పై సెమినార్‌ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెంగళూరులోని క్రాపిన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కుమార్ రాజమణి పాల్గొన్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ మెడికల్ డీప్ లెర్నింగ్‌పై పోస్ట్‌డాక్టోరల్ పరిశోధన కేంద్రాలు మరియు ప్రత్యేకంగా అటెన్షన్ మెకానిజమ్‌లను ఉపయోగించి మెడికల్ ఇమేజ్ సెగ్మెంటేషన్ కోసం అధునాతన ఆర్కిటెక్చర్‌లు పై విద్యార్థులకు అవగాహన పెంచారు. డాక్టర్ రాజమణి, వివిధ డీప్ లెర్నింగ్ అప్లికేషన్‌లపై తన విస్తృత నైపుణ్యాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులను పరిశ్రమసంబంధిత జ్ఞానంతో సన్నద్ధం చేస్తుంది మరియు కృత్రిమ మేధస్సులో అత్యాధునిక పరిశోధనలను అన్వేషించడానికి వారిని ప్రేరేపిస్తుంది. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, విభాగాధిపతి డాక్టర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**రామసముద్రం మార్చి 27 ప్రభాతవార్త**



మదనపల్లి ప్రాజెక్టు పరిధిలో రామసముద్రం మండలం మట్లవారిపల్లి జడ్పీ హైస్కూల్ అంగన్వాడీ కార్యకర్తలకు 27 28 29 ఈ మూడు రోజుల పోషణ్ బి పడాయి బి ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా సిడిపిఓ సుజాత నవ చేతన ఆధార్ శీలా పిల్లలు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి ఆరోగ్యం విద్య అందరికీ ఇవ్వాలి నవచేతన కార్యక్రమం భాగంగా గర్భిణీ స్త్రీ నుండి మూడు సంవత్సరాలు లోపు పిల్లల వరకు సమగ్ర అభివృద్ధి జాతీయ విద్యా విధానం వచ్చిన మార్పులు పట్టి తల్లుల్లో పిల్లల్లో పటిష్టమైన వాతావరణంతో చైతన్య పరచడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని సిడిపిఓ తెలియజేశారు. స్కూల్ హెడ్ మాస్టర్ బాల సుబ్రహ్మణ్యం సిఆర్పి దామోదర్ ప్రీ స్కూల్ పిల్లల్ని ఏ విధంగా ఫౌండేషన్ ఇవ్వాలని అంగన్వాడీ కేంద్రంలో పరిశుభ్రత మంచి వాతావరణం కల్పించాలని తెలియజేశారు. పోషన్ బి పటాయిబి గురించి సూపర్వైజర్ శాంతమ్మ రమణమ్మ,కళ్యాణి, చంద్రకాంత ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.

## నవోదయ పాఠశాల కు ఎంపికైన విద్యార్థిని

**రామసముద్రం మార్చి 27 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా నవోదయ పాఠశాల ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో రామసముద్రం మండలం శీతరగాని పల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న ఎల్ చౌదర్శిని అనే విద్యార్థిని ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడియాల మురళి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి హేమలత , ఆంజనేయులు విద్యార్థినికి అభినందనలు తెలియజేశారు.

## జడ్పీ చైర్మన్‌గా రామగోవిందురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక

**ముద్దనూరు, మార్చి 27, ప్రభాతవార్త:**



కడప జిల్లా జడ్పీ కార్యాలయం ముందు గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ముత్యాల రామగోవింద రెడ్డిని ఎర్రగుంట్ల జడ్పిటిసి తుమ్మిశెట్టి బాలయ్య మరియు ముద్దనూరు వైయస్సార్సీపి మండల కన్వీనర్ శ్రీధర్ రెడ్డి ఆయనకు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్లో తెలుగుభాషను ఐచ్ఛిక చేయడం అనుచితం

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త :**



ఇంటర్మీడియట్లో తెలుగు సబ్జెక్టును ఐచ్చికం చేస్తూ ఆదేశాలు జారీ చేయడం ప్రభుత్వ అనుచితచర్య అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి,తెలుగు రక్షణ వేదిక అధ్యక్షుడు జింకా సుబ్రహ్మణ్యం బుధవారం ఒక ప్రకటనలో అన్నారు. గతంలో ద్వితీయ భాషగా చదువుకున్న విద్యార్థులు ఈ ఏడాది నుండి తెలుగుకు దూరం కావటమేనన్నారు. సాహిత్యం చదవడం వల్ల విద్యార్థులకు సంస్కారం అలవాడటంతో పాటు చక్కని విచక్షణ, సమస్యలను ఎదుర్కొనే ధైర్యం అలవాడతాయని అన్నారు. తెలుగు భాష చదవటం వల్ల మన భాష గొప్పతనాన్ని తీయదనాన్ని తెలుసుకుంటారని తెలుగుదేశంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం చాలా దురదృష్టకరమన్నారు. ఇతర రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక కేరళ ప్రభుత్వాలు వారి భాషలో చదివిన వారికి ఉద్యోగాల్లో ప్రోత్సాహాలు ఇస్తుంటే మనం విద్యార్థులకు తెలుగు కు దూరం చేయటం సరికాదని వారు భవిష్యత్తులో జయంతులు వర్ధంతిలకు తేడా తెలియకుండా తయారవుతారని ప్రభుత్వం తీసుకున్నఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి విజ్ఞప్తి చేశారు.

## రేషన్ కార్డు సభ్యులకు ఈకేవైసీ తప్పనిసరి

**సిద్దవటం, మార్చి 27, ప్రభాతవార్త:**

మండలంలోని రేషన్ కార్డు కలిగి ఈకేవైసీ చేయించుకోని వారు తప్పనిసరిగా చేయించుకోవాలని ఇన్‌ఛార్జి తహసీల్దార్ మాధవీలత తెలిపారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఈ కేవైసీ పూర్తి కాని సభ్యులకు ప్రభుత్వ పథకాలు మంజూరు చేసే సమయంలో ఇబ్బందులు కలిగే అవకాశం ఉండవచ్చున్నారు. రేషన్ కార్డులోని సభ్యులు ఈకేవైసీ చేయించుకోని వారు సమీపంలోని చౌక దుకాణం డీలరు వద్ద ఈకేవైసీ చేయించుకోవచ్చున్నారు. కార్డుదారులకు ఈకేవైసీ పూర్తి చేయడంలో రేషన్ డీలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. 5 సంవత్సరాలు దాటిన పిల్లలు ఆధార్ సెంటర్‌లో కూడా ఈకేవైసీ అప్‌డేట్ చేయించుకోవచ్చున్నారు.

## అటవీ ప్రాంతంలో సాల్ట్ లిక్స్‌లు ఏర్పాటు

**సిద్దవటం, మార్చి 27, ప్రభాతవార్త:**



ఫారెస్ట్ రేంజ్ పరిధి సిద్దవటం రేంజ్‌లో వన్యప్రాణుల కోసం సాల్ట్ లిక్స్‌లను ఏర్పాటు చేశామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ కడప డీఎఫ్‌వో నితిన్ కుమార్ ఆదేశాల మేరకు సిద్దవటం రేంజ్‌లోని అన్ని ఫారెస్టు బీట్లలో వన్యప్రాణులకు నీటి కొరత ఆహారం కొరతను కొంత వరకు తగ్గించేందుకు 200కు పైగా సాల్ట్ లుక్స్‌లను (ఉప్పు గద్దలు) ఏర్పాటు చేశామన్నారు. ఈ ఉప్పు గద్దలో మినరల్స్ ఉండడం వల్ల వాటిని వన్యప్రాణులు నాకితే వాటికి కావాల్సిన మినరల్స్ అందుతాయని ఫారెస్ట్ రేంజర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌ఓ ఓబులేసు ఎఫ్ఎస్ఓ సురేష్ బాబు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

## రంజాన్ సందర్భంగా చీరలు పంపిణీ

**గాలివీడు, మార్చి 27(ప్రభాతవార్త):**



మైనార్టీల పవిత్ర పండుగ రంజాన్ పురస్కరించుకొని బోరెడ్డిగారిపల్లె మాజీ సర్పంచ్ దంపతులు ఆలియాబాను, మహమ్మదరఫీల ఆధ్వర్యంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రతి ఏటా తమ తండ్రి పక్కర్‌సాబ్ జ్ఞాపకార్థం పంచాయతీలోని బోరెడ్డిగారిపల్లె, సుగాలి తాండా, బక్కిరెడ్డిగారిపల్లె, గొందిపల్లెలలో సుమారు 600 మంది మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. గురువారం పెద్దరాత్రి సందర్భంగా కుల మతాలకు అతీతంగా మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తల్లి బసీరున్నీసా, సోదరులు మన్సూర్ మాలిక్ పాల్గొన్నారు.

## శ్రీ సాయి బాలాజీ విద్యార్థి నవోదయకు ఎంపిక

**రైల్వే కోడూరు మార్చి 27 ప్రభాత వార్త**



పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎర్రబాపు నిరంజన్ కుమార్ రెడ్డి జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా నవోదయ కు ఎంపిక అయినట్లు పాఠశాల అధినేతలు పోకల బాబు,ఉప్పలపాటి శ్రీనివాసరాజు లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు చదివిన ఈ విద్యార్థి జవహర్ నవోదయ ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా ఎంపికైనట్లు వారు తెలిపారు అదేవిధంగా తమ పాఠశాలలో కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులు జవహర్ నవోదయ, సైనిక్ పాఠశాలలకు ఎంపికైనట్లు వారు తెలిపారు. నవోదయ కు ఎంపికైన విద్యార్థిని నిరంజన్ కుమార్ రెడ్డిని పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటేశ్వర్లు, కళ్యాణి, వెంకటయ్య, సుకన్య, అరుణ, లిఖిత, మాధురి తదితరులు పాల్గొన్నారు

## రెడ్ వుడ్ పార్కును కాపాడుకుందాం

**రైల్వే కోడూరు మార్చి 27 ప్రభాత వార్త...**



పట్టణంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర పురం ఎస్టీ కాలనీ సమీపంలో ఉన్న రెడ్ వుడ్ పార్క్ ను పరిశుభ్రంగా ఉంచుకుందామని రేంజర్ పిపి శ్యాంసుందర్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ జనార్దన్ సింగ్ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు ఎంపీడీవో సిహెచ్ నాగార్జున సహకారంతో రెడ్ పార్కును పూర్తిస్థాయిలో శుభ్రంగా ఉంచుకున్నందుకు చుట్టుపక్కల ఉన్నవారు సహరించాలని వారు కోరారు. పూర్తిస్థాయిలో ఇంటి నుండి చెత్తను చుట్టుపక్కల వేయకుండా అందరూ శుభ్రతలు పాటించాలని సమీప కాలనీవాసులకు వారు సూచించారు. స్వచ్ఛ భారత్ దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించి పార్కులు అభివృద్ధికి సహరించాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుడిగి శివయ్య కోడూరు అటవి శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు పురపాలక సంఘము సాధారణ సమావేశం

**మైదుకూరు, మార్చి 27, ప్రభాతవార్త:**

పురపాలక సంఘం నందు పోరుమామిళ్ల రోడ్డు తెలుగు కాలనీ మున్సిపల్ కౌన్సిల్ హాల్‌లో సాధారణ సమావేశం 29 న ఉదయం 11 గంటలకు చైర్ పర్సన్ అధ్యక్షతన సమావేశం ఉంటుందని మైదుకూరు పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి ప్రకటనలో తెలియజేశారు.

## బద్దెన కళాపీఠం ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు

**బద్వేల్ అర్బన్, మార్చి 27, ప్రభాతవార్త**



శ్రీ బద్దెన కళా పీఠం ఆధ్వర్యంలో విశ్వావసు నామ ఉగాది వేడుకలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు ఈనెల 30 వ తేదీ ఆదివారం సాయంకాలం 5 గంటలకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సాయంకాలం 4 గంటల నుండి కమలకూరు సాలయ్య బృందం చేక్రర సాము ప్రదర్శన, 5 గంటల నుండి బద్దెన విగ్రహానికి పూలమాల కార్యక్రమం ,6 గంటల నుండి పంచాంగ శ్రవణము, బ్రహ్మశ్రీ కనుమల్ల సత్యనారాయణ శర్మ చే నిర్వహిస్తున్నారు. అనంతరము ఉగాది పురస్కారాలు ఇవ్వనున్నారు. ముఖ్య అతిథులుగా బద్వేలు డివిజన్ రెవిన్యూ అధికారి ఏ చంద్ర మోహన్ , మున్సిపల్ కమిషనర్ బద్వేల్ వివి నరసింహారెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గాజులపల్లి వెంకటసుబ్బారెడ్డి, కళారత్న, లలిత కళాభిరామ పింఛము అధ్యక్షులు గొల్లపల్లి జయన్న, విశ్రాంత సీ ఈ భూమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి , పెసల నాగరాజ, బిజివేముల నాగేశ్వర రెడ్డి ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరుకానున్నారు. కావున కళాభిమానులు, సాహితీ ప్రియులు, బద్వేలు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు పాల్గొని ఉగాది వేడుకలను విజయవంతం చేయాలని అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, ప్రధాన కార్యదర్శి బలపనూరు శంభూప్రసాద్, కోశాధికారి మన్నేపల్లి రాజయ్య, ఉపాధ్యక్షులు సివి నాగేశ్వరరావు, సాంస్కృతిక కార్యదర్శి చింతంరెడ్డి రామచంద్రారెడ్డి లు కోరారు.

## పీలేరు పంచాయతీకి రూ. 42.84 లక్షల ఆదాయం

**పీలేరు మార్చి 27, ప్రభాతవార్త:**


వేలంపాటలు నిర్వహిస్తున్న దృశ్యం

పీలేరు మేజర్ పంచాయతీలో గురువారం నిర్వహించిన వేలం పాటల ద్వారా రూ.42, 84,500 ఆదాయం సమకూరిందని డీఎల్పీవో నాగరాజ తెలిపారు. పోలీసు బందోబస్తు నడుమ వారపుసంత, దినసరి కారకాయల మార్కెట్, మాంసపు దుకాణాలు, జంతువధ శాల, వ్యాపార సముదాయం తదితరాలకు ఈవో గురుమోహన్, సర్పంచి హబీబా బాషా ఆధ్యక్షతన వేలం పాటలు నిర్వహించారు. మొత్తం 30 మంది వ్యాపారులు ఈ ప్రక్రియలో పాల్గొనగా మొదట వారపుసంతకు వేలం పాటలు నిర్వహించగా రూ. 28,25,000లకు ఆశోక్ రెడ్డి దీన్ని దక్కించుకున్నారు. ఎప్పటిలాగే అశోక్ రెడ్డి కె వారపుసంత దక్కేలా కూటమి నాయకులు మంతనాలు జరిపారు. వ్యాపారులు వినకపోవడంతో నేరుగా వేలం పాటలను నిర్వహించారు. వేలం పాటల ధరను పెంచుకుంటూ పోతున్న వ్యాపారునితో కూటమి నాయకులు అడ్డుతగలడంతో కాసేపు గందరగోళం నెలకొంది. పోలీసులు కల్పించుకుని గొడవ పెద్దది కాకుండా నిలువరించారు ఎట్టకేలకు వేలం పాటలు ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. కూరగాయల మార్కెట్కు రూ.5.55 లక్షలు, ప్రైవేటు బస్టాండు రూ.6.02 లక్షలు, జంతు వధశాల రూ.3.25 లక్షల ఆదాయం సమకూరిందని డీఎల్పీవో చెప్పారు వారపు సంతకు గతేడు రూ 10 47 లక్షల నుంచి ఈఏడాదికి రూ.28.20 లక్షల ఆదాయం సమకూరిందని ఆయన తెలిపారు.

## రికార్డు స్థాయిలో ఆదాయం

**కురబలకోట మార్చి 27 ప్రభాతవార్త**

మండలం ముదివేడు గ్రామ వారపు సంత వేలం పాట రికార్డ్ స్థాయిలో 563000 రూపాయలుకు నౌషాద్ అనే వ్యక్తి దక్కించుకున్నారు .ఈ సందర్భంగా ఎంపీడీఓ గంగయ్య మాట్లాడుతూ మంచి ఆదాయం వచ్చిన తరుణంలో ఈ ఆదాయాన్ని గ్రామ తాగునీటి అవసరాలకు మరియు అభిరుద్ధికి వాడుతాము అని పేర్కొన్నారు అలాగే పంచాయితీ బోర్డు నిర్దేశించిన ధరలకు మాత్రమే గేటు రుసుము వసూలు చేయాలనీ సూచించారు నిబంధనలు విరుద్ధంగా గేటు వసూలు చేస్తే వారి కాంట్రాక్టు రద్దు చేస్తాం అని అలాగే వేలంలో పాడుకున్న మొత్తంన్ని 15 రోజుల్లో పూర్తి గా కట్టేయాలి అని లేనిచో రద్దు చేసి మరొకరి కేటాయిస్తాము అని పేర్కొన్నారు



## మధ్యంతర భృతి, కరువు భత్యములను ప్రకటించాలి

**రాయచోటి మార్చి 27 ప్రభాతవార్త**

ఉద్యోగ ,ఉపాధ్యాయులకు బకాయి ఉన్న మూడు కరువు బత్యములలో కనీసం ఒక డి ఎ ని విడుదల చేసి, పిఆర్సి కమిషన్‌ను నియమించి నివేదిక వచ్చేలోగా మధ్యంతర భృతిని ప్రకటించాలని నోబెల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు కోరారు. నేడు పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ని పులివెందుల లోని వారి క్యాంప్ కార్యాలయం ముందు జరిగిన ఒక సమావేశంలో ఎన్ టి ఏ నాయకులతో కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై దృష్టి సారించాలని, ఉద్యోగులను కూడా ప్రజలలో భాగముగా గుర్తించాలని, వారి సమస్యలపై కార్యాచరణ సిద్ధం చేసేలా ప్రభుత్వాన్ని ఒప్పించాలని ఎన్ టి ఏ సంఘ నాయకులతో కలిసి విన్నవించడం జరిగిందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు తెలియజేశారు. అదేవిధంగా పలు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని సమస్యలపై వారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందని ఆయన తెలియజేశారు. 12వ పిఆర్సి కమిషనర్‌ను వెంటనే నియమించాలి. పిఆర్సి అమలు అయ్యేలోపు 29 అయ్యార్ ప్రకటించాలి అదే వధంగా ఇంకను మిగిలి పోయిన జిపిఎఫ్, ఏపీజిఎల్ఐ, సరెండర్ లీవులు తదితర బకాయిలను చెల్లించాలి. కార్యక్రమంలో ఎన్టిఏ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రెడ్డి రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి సురేష్ కుమార్ , రాష్ట్ర కౌన్సిలర్ అబ్దుల్ గఫార్, వైయస్సార్ కడప జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణమరాజు, . రామసుబ్బ

## మానవత్వాన్ని చాటిన మాస్ కమిటీ సభ్యులు

**బద్వేలు అర్బన్ మార్చి 27 ప్రభాతవార్త**

ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల వైద్యం ఇచ్చేందుకు స్తోమత లేని వెంకటయ్య నగర్ కు చెందిన సురేంద్ర అనే వ్యక్తికి సహాయం చేయగలరని గ్రూపులలో పెట్టిన మెసేజ్ కు స్పందించిన మాస్క్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లాబకాష్ ఉపాధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా( ఉమా ట్రావెల్స్ ) సెక్రటరీ గౌస్ బాషా (బబ్బి) సెక్రటరీ సరిటాల మోలాలి బద్వేల్ గవర్నమెంట్ ఖాజి సాహెబ్ షఫీ సెలక్షన్ కమిటీ సభ్యులు మాస్క్ కమిటీ డైరెక్టర్ రా సాయిపేట అబ్దుల్ షరీఫ్ డైరెక్టర్ (ఉమర్ ట్రావెల్స్) షరీఫ్ డైరెక్టర్ కరీముల్లా డైరెక్టర్ నాయబ్ రసూల్ డైరెక్టర్ మహబూబ్ హుస్సేన్ డైరెక్టర్ ఇంతియాజ్ అంజాద్ భాష లు గురువారం కమిటీ కార్యాలయంలో ఐదు వేల రూపాయలు నగదుతో పాటు నిత్యవసర సరుకులు కమిటీ సభ్యుల చేతులమీదుగా సురేంద్ర కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మరింత సహాయం అవసరమైతే సురేంద్ర కుటుంబ సభ్యులకు మాస్క్ కమిటీ సహాయం అందిస్తామన్నారు, వారి కుటుంబానికి అవసరమైతే ఉచిత కుట్టుమిషన్ శిక్షణ ఇచ్చి వారికి ఉచితంగా మిషన్ కూడా అందజేస్తామని మాస్ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్ర కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ పరిస్థితిని అర్థం చేసుకుని తమకు సహాయం అందజేసిన కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు

## ముస్లిం సోదరులకు విస్తార విందు

**పీలేరు మార్చి 27 ప్రభాతవార్త :**

పీలేరు మండలం కావాలి పంచాయతీ ఒంటిల్లు టిడిపి నేత గాలేటి శ్రీధర్ నాయుడు గురువారం ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు రంజాన్ మాసంలో కఠిన ఉపవాసం ఉంటున్న ముస్లిం సోదరులకు ఒక పూట భోజనం ఏర్పాటు పుణ్యకార్యంగా భావించి ఈ కార్యక్రమం చేపట్టామన్నారు

## వడదెబ్బ తగలడంపై అవగాహన సదస్సు



**సుండుపల్లి, మార్చి 27, ప్రభాతవార్త:**

మండలం రాయవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని కురవపల్లి నందు వడదెబ్బ తగలకుండ జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ రూబీనా ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎండలు ఎక్కువ ఉన్నందున ఉదయం వేళలో పనికి వెళ్లాలని, తప్పనిసరిగా గొడుగు వాడాలని, తెల్లని బట్టలు వేసుకోవాలని, తప్పనిసరిగా చెప్పులు వాడాలని, నీళ్లు తీసునివెళ్లాలని చెప్పారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిలో అధిక ఉష్ణోగ్రత్త తలనొప్పి వికారం వాంతులు స్పృహ కోల్పోవడం ఉంటుందని, అతని చల్లని ప్రదేశంలోని తీసుకొని వచ్చి ఒఆర్‌స్ ద్రావణం కొద్దికొద్దిగా తాపుతు తరువాత చికిత్స కొరకు హాస్పిటల్‌కు తీసుకు వెళ్లాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఇఒ వీరనారాయణ, సిహెచ్ఒ ప్రేమలత, ఎఎన్ఎం సౌజన్య ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకటరాయుళ్లు అరెస్టు

**ముద్దనూరు,మార్చి 27, ప్రభాతవార్త:**

మండలంలోని చిన్నదుద్యాల గ్రామానికి చెందిన ఆరుగురు పంట పొలాల సమీపంలో పేకాట జూదాన్ని ఆడుతున్నట్లు ఎస్ఐకు సమాచారం రావడంతో గురువారం సిబ్బందితో కలిసి దాడి చేసి వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 4740 రూపాయల నగదు మరియు 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు.

## విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థికి నవోదయలో సీటు

**రైల్వేకోడూరు అర్బన్, మార్చ్ 27,ప్రభాత వార్త.**



మంగళవారం ప్రకటించినటువంటి జవహర్ నవోదయ ఎంట్రన్స్ ఫలితాలలో విజయ కేతానం ఎగరవేసిన స్థానిక పగడాల పల్లెలోని విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ విద్యార్థి అహార నివేదిక్. శ్రీమతి రమాదేవి, శ్రీ సునీల్ కుమార్ కుమారుడైనటువంటి అహార నివేదిక్ రాష్ట్రస్థాయిలో 100 కి 91 మార్కులు సాధించి జాతీయస్థాయిలో ప్రతిష్టాత్మకమైనటువంటి జవహర్ నవోదయ స్కూలు నందు ఆరవ తరగతికి సీట్ సాధించారు. ఈ సందర్భంగా వారిని విక్టరీ చిల్డ్రన్స్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీ పద్మావతి మేడం గారు మరియు సహచర ఉపాధ్యాయ బృందం అహార్ నివేదిక నీ అభినందించారు. భవిష్యత్తులో ఇంకా బాగా చదివి జాతీయస్థాయిలో పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆశీర్వదించారు.

## ఉపాధ్యాయులను వేధించడం తగదు

**ఎడ్యుకేషన్ మార్చి 27 ప్రభాతవార్త :**

పదవ తరగతి పరీక్షల నిర్వహణలో జరిగే ప్రతి తప్పుకు ఆయా పరీక్ష కేంద్రంలోని ఛీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్ మెంటల్ అధికారి, ఇన్విజిలేటర్లను బాధ్యులను చేయడం సరైన పద్ధతి కాదని ఆపస్) తీవ్రంగా ఖండిస్తున్నదని ఆపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టెం చెన్నయ్య, డి. కొండారెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పరీక్షల విధులంటేనే హడలిపోయే పరిస్థితి జిల్లాలో తీసుకురావడం శోచనీయమని దీనిని వాటర్ బాయ్ దొంగచాటుగా కిటికీలోనుండి ప్రశ్నాపత్రం ఫోటో తీసి, ప్రైవేట్ పాఠశాలల మాఫియాకు వాట్సాప్ లో పంపిస్తే, ఆ మాఫియా జోలికి వెళ్లకుండా, చేయని తప్పుకు ఉపాధ్యాయులను దోషులుగా ముద్రవేసి, ముసుగులు తొడిగి సమాజం ముందు నేరస్థులుగా నిలబెట్టడం విచారకరమన్నారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం పరీక్షల సమయంలో ఎక్కడో ఒక చోట జరిగే చిన్న చిన్న తప్పులను పట్టుకుని ఉపాధ్యాయులను వేధించడం తగదని వారు పేర్కొన్నారు.

## 29న పేరాలగుట్ట వేలంపాట

**గాలివీడు, మార్చి 27(ప్రభాతవార్త):**

మండలంలోని గోరాన్‌చెరువు గ్రామం గేటు కుమ్మరపల్లి వద్దనున్న పేరాలగుట్ట బండరాళ్ల కంకర రవాణా వాహనములపై 2025-26 సంవత్సరానికి గాను టోల్‌గేటు బహిరంగ వేలం నిర్వహించబడునని సర్పంచ్ దీప్తి, పంచాయతీ కార్యదర్శి సరోజమ్మలు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల గుత్తేదారులు సంబంధిత ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవలసినదిగా, మరిన్ని వివరాలకు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సంప్రదించవలసినదిగా వారు తెలిపారు.

## పిఆర్సీ కమిటీ, మధ్యంతర భృతి సాధన కోసం

**ఎడ్యుకేషన్ మార్చి 27 ప్రభాతవార్త:**



12వ పిఆర్సీ అమలు ఇప్పటికే 21 నెలలు ఆలస్యమైనందున వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని,రాష్ట్ర ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథరెడ్డి కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యంతర భృతి(ఐ.ఆర్) 30 ప్రకటించాలని 12 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు చాలా కాలంగా కోరుతున్నప్పటికీ ప్రభుత్వం స్పందించనందున వాటి సాధన కోసం రాష్ట్ర ఫ్యాప్టో ఏప్రిల్ 2వ తేదీ అన్ని జిల్లాల కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్యాప్టో కడప జిల్లా కార్యవర్గ సమావేశము చైర్మన్ మాదన విజయ కుమార్ అధ్యక్షతన ఎస్.టి.యు జిల్లా కార్యాలయం నందు నిర్వహించారు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు చెల్లించవలసిన ఆర్థిక బకాయిలు 30 వేల కోట్లు ఉండగా ఇటీవల రెండు విడతలుగా 7300 కోట్లు చెల్లించారని, ఇంకనూ చెల్లించవలసిన 11వ పిఆర్సీ, డి.ఎ, సరెండర్ లీవ్, సిపిఎస్ ఉద్యోగుల బకాయిలతో కలిపి దాదాపు 23 వేల కోట్లు ప్రభుత్వం చెల్లించవలసి ఉందని వెంటనే చెల్లింపులకు సంబంధించి రోడ్ మ్యాప్ ప్రకటించి బకాయిల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో కార్యవర్గ సభ్యులు కె.సురేష్ బాబు, కె.బాలగంగిరెడ్డి, పాలెం మహేష్ బాబు, ఎస్.ఎం.డి.ఇలియాస్ భాష, పి.ఖాదర్ భాషా, ఆర్.అబ్దుల్లా, రాజశేఖర్, హరి కొండయ్య, సంగమేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, బి.రాజు, జ్యోతి రామచంద్ర ాబు, శ్యామలాదేవి, నీహారిక పాల్గొన్నారు.

## కౌథ్ ఐటి సంస్థతో సాంకేతిక అవగాహన

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**



అన్నమాచార్య యూనివర్సిటీ, న్యూ బోయనపల్లి, రాజంపేట క్యాంపస్ లో ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఒక విశిష్ట సాంకేతిక అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ హైదరాబాద్‌కు చెందిన కౌత్ ఐటీ సిఇఓ డా. కృష్ణ నాగరాజన్, సాఫ్ట్వేర్ ఆర్కిటెక్ట్ పుత్తూరు మోహన్ రెడ్డిలు అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. డా. కృష్ణ నాగరాజన్ మాట్లాడుతూ 1999లో కౌత్ ఐటి సంస్థ స్థాపించబడిందన్నారు. రెండు సార్లు సిఎంఎంఐ డెవలప్మెంట్ లెవెల్ 3 ప్రమాణాన్ని పొందిన ఉత్తమ సాఫ్‌వేర్ అభివృద్ధి సంస్థ అని తెలిపారు. సంస్థ ప్రధానంగా రెండు విభాగాల్లో సేవలందిస్తుందని వివరించారు: మొదటిది ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ విభాగం – ఇది ఫర్మ్‌వేర్, మల్టీమీడియా కోడెక్‌లు, పారిశ్రామిక కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్ అభివృద్ధి చేస్తుందని, రెండవది అప్లికేషన్ సాఫ్ట్‌వేర్ విభాగమన్నారు. ఇది వెబ్, మొబైల్, హెల్త్‌కేర్, డేటా మైనింగ్ వంటి అప్లికేషన్ల అభివృద్ధిలో నిపుణత కలిగి ఉందన్నారు. పుత్తూరు మోహన్ రెడ్డి విద్యార్థులకు తాజా సాంకేతిక అంశాల పై విపులంగా అవగాహన కల్పించారు. కార్యక్రమానికి యూనివర్సిటీ ప్రోచాన్స్‌లర్ సి.అభిషేక్‌రెడ్డి, వైస్‌చాన్స్‌లర్ సాయిబాబారెడ్డి, రాజంపేట ప్రిన్సిపాల్ ఎస్.ఎమ్.వీ. నారాయణలు హాజరై ముఖ్య అతిథులను గౌరవించారు. విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల ద్వారా పరిశ్రమలో మారుతున్న సాంకేతిక ధోరణులపై స్పష్టమైన అవగాహనతో పాటు కెరీర్‌కు మార్గనిర్దేశనం పొందారు.

## పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి



రాయచోటి, మార్చి 27 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా గురువారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఆంజనేయపేట, 14 వ వార్డు నందు టిడిపి నాయకులు దేవేందర్ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పేదలకు ఉచిత నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఉగాది, రంజాన్ పండుగ సందర్భంగా టిడిపి నాయకులు దేవేందర్ రెడ్డి, జ్ఞానేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం ఎంత గర్వించదగ్గ విషయమన్నారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ప్రతి ఒక్కరు పేదలకు సాయం చేసి ఆదుకోవాలని మంత్రి వర్యులు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అండగా ఉంటుంది

### రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి



నివాళులర్పిస్తున్న మంత్రి

మదనపల్లె, మార్చి 27 ప్రభాతవార్త :

వైసిపి కార్యకర్తల చేతిలో హత్యకు గురైన టిడిపి కార్యకర్త రామకృష్ణ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రోడ్ల రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని పుంగనూరు మండలం క్రిష్ణాపురంలో ఇటీవల రామకృష్ణ హత్యకు గురైన విషయం తెలిసిందే. గురువారం మంత్రి ఆరుగురు ఎమ్మెల్యేలతో కలిసి రామకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి కర్మక్రియల్లో పాల్గొన్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాజకీయ కక్షలతో వైసిపి నేతల చేతుల్లో రామకృష్ణ హత్యకు గురికావడం జరిగిందన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తుందన్నారు. ఇలాంటి ఘటనలు ఎక్కడా పునరావృతం కాకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వీరి కుటుంబానికి అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు ఎమ్మెల్యేలు ఎస్.అమరనాథ్‌రెడ్డి, గురిజాల జగన్‌మోహన్, మురళీమోహన్, పులిపర్తి నాని, బొజ్జల సుదీర్‌రెడ్డి, షాజహాన్‌బాషా, చిత్తూరుజిల్లా టిడిపి అధ్యక్షులు సిఆర్.రాజన్, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు, పుంగనూరు ఇన్‌చార్జ్ చల్లాబాబు, తంబళ్లపల్లె ఇన్‌చార్జ్ దాసరపల్లె జయచంద్రారెడ్డి, రాజంపేట పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్‌లు పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫారం తొలగించండి

మైదుకూరు, మార్చి 27, ప్రభాతవార్త:



పట్టణ కడప రోడ్డులోని ప్రధాన రోడ్డుపైనే తక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫరం తొలగింపు చర్యలు చేపట్టాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ మైదుకూరు పట్టణ విద్యుత్ అధికారులను కోరారు. ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారం ప్రమాదానికి గురికాకముందే విద్యుత్ శాఖఅధికారులు తొలగింపు చర్యలు తీసుకోవాలని లేకపోతే ఈ సమస్యపై రైతు సేవా సమితి పట్టణ సమితి ఆధ్వర్యంలో సమస్య పరిష్కారమయ్యే వరకు వివిధ రూపాలలో దశలవారీగా ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్, పిండి మిషన్ సుబ్బరాయుడు, రామాంజనేయరెడ్డి, శామీర్ భాష, సైమన్, జేమ్స్ పాల్గొన్నారు.

## బాబావలి ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ



ప్రొద్దుటూరు మార్చి 27 ప్రభాతవార్త

టిడిపి యువ నాయకులు బాబావల్లి ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి చేతుల మీదుగా గురువారం 350 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులు ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం ఆనవాయితీగా వస్తోందన్నారు అందులో భాగంగా కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని అమృత నగర్ కు చెందిన టిడిపి యువ నాయకులు బాబావలి ప్రతి సంవత్సరం నిరుపేద కుటుంబాలకు పది రకాలైన నిత్యవసర వస్తువులను కలిపి కిట్టుగా ఏర్పాటు చేసి రంజాన్ తోఫా పేరుతో అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు అందులో భాగంగా గురువారం సుమారు 350 మంది నిరుపేదలకు మరియు పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు తన చేతుల మీదుగా రంజాన్ తోఫా పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు ఈ సందర్భంగా బాబావలి కుటుంబ సభ్యులకు అల్లా దయ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమాల్, ఖాదర్బాషా, బాబావలి తండ్రి ఖాదర్బాషా, రియాజ్ , మహమ్మద్ బాబా, గౌస్, గైబుసా ఇమామ్ వంశీ సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## 30న శ్రీ పెద్దమ్మ తల్లి ఉగాది సంబరాలు

దువ్వూరు, మార్చి 27, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులో కేసీ కాలువ కట్ట మీద వెలసి ఉన్న శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానంలో ఈ నెల 30వ తేదిన ఉగాది సంబరాలను వైభవంగా నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 30వ తేది ఆదివారం పెద్దమ్మ తల్లికి అభిషేకాలు, పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. అలాగే ఉత్సవాల సంధర్భంగా ఆదివారం బండలాగుడు పోటీలు నిర్వహిస్తామని ఈ పోటీలలో గెలుపొందిన ఎద్దులకు వరుసగా 40 వేలు, 30వేలు, 20వేలు, 15వేలు బహుమతిగా అందజేస్తారన్నారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ ఉత్సవాల్లో గ్రామస్థులు పాల్గొని పెద్దమ్మ తల్లి కృపకు పాత్రులు కావాలని కోరారు.

మాజీ ఎమ్మెల్యే కి ఝలక్...

# ఖాజీపేట వైస్ ఎంపీపీగా ముమ్మడి స్వప్న





ఖాజీపేట, మార్చి 27, ప్రభాతవార్త:

ఖాజీపేట మండల వైస్ ఎంపీపీ ఎన్నికలో మాజీ ఎమ్మెల్యేకి ఖాజీపేట వైకాపా ఎంపీటీసీలు, ఏపీఐఐసీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డిలు ఝలక్ ఇచ్చారు. వివరాల్లోకి వెళితే..ఖాజీపేట వైస్ ఎంపీపీ-2గా ఇదివరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఖాజీపేట ఎంపీటీసీ 3 సభ్యుడు దుగ్గిరెడ్డి చంద్ర భాస్కర్ రెడ్డి ఉండేవారు. కానీ శాసనసభ ఎన్నికల ముందు ఆయన తన వైస్ ఎంపీపీ స్థానానికి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. దీనితో ఆ స్థానం అలాగే ఖాళీగా ఉంది. బుధవారం నాడు ఖాళీగా ఉన్న వైస్ ఎంపీపీ 2 స్థానినాకి ఎన్నిక జరిగింది. ఖాజీపేట మండలంలో మొత్తం 14ఎంపీటీసీ స్థానాలు ఉండగా అందరూ వైకాపా వారు గెలుపొందారు. శాసనసభ ఎన్నికల్లో అందులో ఇద్దరు తెదేపా లోకి, ఒకరు కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఒకరు రాజీనామా చేశారు. దీంతో మొత్తం మీద వైకాపాకి 11మంది ఎంపీటీసీలు, తెదేపాకి ఇద్దరు, కాంగ్రేస్ పార్టీకి ఒక్కరు ఎంపీటీసీల సంఖ్యాబలం ఉంది. వైకాపాకు ఉన్న సంఖ్యాబలం దృష్ట్యా వైస్ ఎంపీపీ ఎన్నిక ఆ పార్టీకి లాంఛన ప్రాయమే కావాల్సి ఉంది. కానీ అసలు కథ ఇక్కడే మొదలైంది. సాధారణ ఎన్నికలు ముగిసినప్పటి నుండి మాజీ శాసనసభ్యులు రఘురామిరెడ్డి తీరును నిరసిస్తూ వస్తున్న ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి తన సొంతమండలం ఖాజీపేటలో రఘురామునికి చెక్ పెట్టేలా వ్యవహరించారు. కార్యకర్తలను పట్టించుకోని, నాయకులను గాలికి వదిలేసిన మాజీ ఎమ్మెల్యే తీరును నిరసిస్తూనే పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ కేడర్‌ని చెదరనీయకుండా చూసుకుంటే మఖ్యంగా తన వర్గాన్ని కాపాడుకుంటున్న గంగాధర్ రెడ్డి వైస్ఎంపీపీ స్థానాన్ని తన వర్గానికి చెందేలా పావులు కదిలారు. మొదటగా పార్టీకి వీరవిధేయునిగా సేవలందిస్తూ పార్టీకి అహర్నిశలు కృషి చేసిన ముత్తులూరు పాడు బాబురెడ్డి వైస్ ఎంపీపీ స్థానాన్ని ఆశించారు. కానీ రఘురామిరెడ్డి వైకాపా తరపున రావులపల్లె ఎంపీటీసీ అభ్యర్ధి కనపర్తి సుబ్బారెడ్డిని పోటీలు నిలిపారు. దీంతో ఆయనకు ధీటుగా గంగాధర్ రెడ్డిని పార్టీకి తన సొంత సొమ్ములు సైతం ఖర్చు పెట్టుకొని సేవచేస్తున్న ముత్తలూరుపాడు బాబురెడ్డి భార్య ఎంపీటీసీ ముమ్మడి స్వప్నని ఇండిపెండెంట్ అభ్యర్థిగా రంగంలోకి దింపారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికలో మొత్తం 11మంది సభ్యులు పాల్గొనగా వైకాపా అభ్యర్థికి ముగ్గురి మద్దతు మాత్రమే లభించింది. గంగాధర్ రెడ్డి బలపరిచిన ఇండిపెండెంట్ అభ్యర్థి ముమ్మడి స్వప్నకి 5మంది సభ్యుల మద్దతు లభించింది. తెలుగుదేశం పార్టీ సభ్యులు ఎవరికి మద్ధతు తెలుపలేదు. దీంతో ఎక్కువ మంది సభ్యుల మద్దతు పొందిన ముమ్మడి స్వప్నని వైస్ ఎంపీపీగా గెలుపొందినట్లు ఎన్నికల ప్రోసీడింగ్ ఆఫీసర్ ప్రకటించారు. దీంతో గత రెండు రోజుల నుండి కొనసాగుతున్న సస్పెన్స్‌కు తెర పడడంతో దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి శిబిరంలో ఆనందం వెల్లివెరిసింది. ఈ సంధర్భంగా వైస్ ఎంపీపీ ముమ్మడి స్వప్న మాట్లాడుతూ తన ఎన్నికకి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమైన ప్రతి ఒక్క నాయకునికి సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎన్నిక ఖాజీపేట మండలం మొత్తం మీదనే కాకుండా కడప జిల్లాలో సైతం చర్చనీయాంశంగా మారింది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ దుగ్గిరెడ్డి గంగాధర్ రెడ్డి ఖాజీపేట మండలంలో తన వర్గం వారిని గెలిపించుకొని మండలంలో తమ పట్టును నిరూపించుకోవడం గురఇంచి సైతం ప్రజలు మరోమారు గుర్తుచేసుకొని మాట్లాడుకోవడం విశేషం.

## ఒంటిమిట్ట గంగమ్మ తల్లిని దర్శించుకున్న అతికారి కృష్ణ





సిద్దవటం, మార్చి 27, ప్రభాతవార్త:

నియోజకవర్గం ఒంటిమిట్టలో నడివీధి గంగమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ప్రముఖ పారిశ్రామికవేత్త మాడా జయరాం కుమారుడు జయకృష్ణ ఆహ్వానం మేరకు రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇన్‌ఛార్జి అతికారి కృష్ణ అమ్మవారి జాతర మహోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక కూటమి నాయకులు జనసేన పార్టీ పార్లమెంటు ఇన్‌ఛార్జి జగన్ మోహన్ రాజుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాలువాలు కప్పి గజమాలలు వేసి బాణాసంచా కాల్చుతూ పూల వర్షం కురిపిస్తూ బ్యాండ్ బాజాలతో భారీ జనసందోహం మధ్య అమ్మవారి గుడి వద్ద ర్యాలీగా స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తరువాత వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తుల కోసం ఉచిత మాంసాహార భోజన కార్యక్రమాన్ని ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. అక్కడి నుంచి ఎద్దుల బండ లాగుడు పోటీలను అతికారి కృష్ణ ప్రారంభించారు. ఇందులో గెలిచిన గిత్తలకు మొదటి బహుమతిగా రూ.50వేలు నగదును కృష్ణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ రాష్ట్ర కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకట సుబ్బయ్య, సిద్దవటం పంచాయతీ ప్రతినిధి భవనాసి ఓబులయ్య, పి.గంగయ్య, మహబూబ్‌బాద్ శ్రీకాంత్, మందపల్లి ప్రభు, బీగాల సుబ్రమణ్యం, జనసైనికులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం

జమ్మలమడుగు, మార్చి 27, ప్రభాతవార్త:



జమ్మలమడుగు మున్సిపాలిటీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని ఈ మేరకు పట్టణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, నూతన నిర్మాణాలు చేపట్టి పట్టణం అభివృద్ధి చేస్తామని రాష్ట్ర విప్, శాసనసభ్యులు చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మరియు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిల సహకారంతో దాదాపు రూ.18 లక్షల వ్యయంతో పాత బస్టాండు కూడలిలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ దుకాణాల సముదాయాన్ని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, టీడీపీ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు గోనా పురుషోత్తంరెడ్డి, జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్‌షా సాదిక్ పాషా ఖాద్రిలతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దుకాణాలను ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జిలను నాయకులు నూతన దుకాణాల యజమానులు కాశ్మీర్ శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలో వందల సంవత్సరాల నుంచి చాలా దుకాణాలు ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తగా నిర్మాణాలు చేపట్టి జమ్మలమడుగు మున్సిపాలిటీని అందంగా తీర్చిదిద్దుతామని అలాగే ప్రజలకు ట్రాఫిక్ సమస్య లేకుండా రోడ్లను కూడా విస్తరించి నాలుగు రోడ్లు రహదారి ఏర్పాటు చేస్తామని దీనివల్ల ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేకుండా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప, సీఎస్ఐ రాయలసీమ డయాసిస్ దుకాణ సముదాయాల ఇన్‌ఛార్జి వైకే కిరణ్, ఎన్డీఏ కూటమి నాయకులు, టీడీపీ, బీజేపీ నాయకులు, మైనార్టీ నాయకులు, పూలదుకాణాల యజమానులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## తలమంచిపట్నం పీఎస్‌ను ఆకస్మిక తనిఖీ

జమ్మలమడుగు, మార్చి 27, ప్రభాతవార్త:

జమ్మలమడుగు రూరల్ పరిధిలోని తలమంచిపట్నం పోలీసు స్టేషన్(పీఎస్)ను జిల్లా ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఉమెన్ హెల్ప్ డెస్క్‌ను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించారు. స్టేషన్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా విచారించి పరిష్కరించాలన్నారు. రికార్డులు అప్‌డేట్ చేసుకోవాలని ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులపై సత్వరం స్పందించి విచారించి పరిష్కరించాలన్నారు. స్టేషన్‌లో సిబ్బంది విధులను గురించి జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాలకు వెళ్లి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఆదేశించారు. గ్రామాల్లో నైట్ హాల్ట్ చేయాలని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ తదితర నేరాలు జరగకుండా గట్టిగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ వెంట జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు, జమ్మలమడుగు రూరల్ సీఐ గోపాల్‌రెడ్డి, అర్బన్ సీఐ ఎస్.లింగప్ప, సబ్ డివిజనల్‌లోని ఎస్సైలు, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.



## నేత్రదానం ఇద్దరి అంధులకు చూపు



నేత్ర నిధికి కార్నియాలను అందిస్తున్న వైయస్ సుశీలమ్మ కుటుంబ సభ్యులు

పులివెందుల,మార్చి 27,ప్రభాత వార్త:

నేత్రదానం ఇద్దరి అందులకు చూపు అని స్నేహిత అమృత హస్తం సేవా సమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు అన్నారు. గురువారం ఉదయం పట్టణం చవ్వా సుభాకర్ రెడ్డి కాలనీ లోని వైయస్ సుశీలమ్మ మరణించడంతో ఆమె భర్త వైయస్ ఆనంద్ రెడ్డి, కుమారుడు వైయస్ రాజేష్ రెడ్డి, కుమార్తెలు వైయస్ సునీత, సాధన లు నేత్ర దానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు కి సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతురాలి నివాసం నందు పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి హైదరాబాద్ లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధి కి పంపడం జరిగింది. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు, బంధువులు మరణించిన సమయంలో దుఃఖం లో ఉన్నటువంటి కుటుంబ సభ్యులు సమయస్ఫూర్తి తో నేత్రదానానికి అంగీకరించి 9866727534 లేదా 7093204537 లకు సమాచారం ఇస్తే పార్థివ దేహం వద్దకే వచ్చి కార్నియా లను సేకరించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానానికి అంగీకరించిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

## ముగిసిన శ్రీ రంగనాయకుల ఉత్సవాలు

చిట్వేలి, మార్చి 27, ప్రభాతవార్త:



మండల పరిధిలోని నగిరిపాడు గ్రామం నందు పది రోజులు పాటు నిర్వహించిన శ్రీరంగనాయకుల స్వామి ఉత్సవాలు గురువారంతో ఘనంగా ముగిశాయి. స్వామివారి మూల విగ్రహంకు అర్చకులు ప్రత్యేక అలంకారం చేశారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. జట్టువారిపల్లి గ్రామస్తులు మధ్యాహ్నం రాత్రి పెద్ద ఎత్తున అన్నదానం చేపట్టారు. రాత్రి బ్రహ్మంగారి జీవిత చరిత్ర పౌరాణిక నాటకాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. తదుపరి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు నిర్వహించినట్లు ఆలయ కమిటీ పెద్దలు తెలియపరిచారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా పెద్ద ఎత్తున స్వామి వారి ఉత్సవ కార్యక్రమాలను నిర్వహించడం లో వస్తు ధన రూపేన సహకరించిన యావత్ భక్తులందరికీ ఆలయ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## పంచాయతీ అభివృద్ధికి సహకరించాలి

కలికిరి, మార్చి 27, ప్రభాతవార్త:

మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి నవాజ్ బాషా తెలిపారు. గురువారం పంచాయతీలోని గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటి పన్నులు వసూలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నవాజ్‌బాషా మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా మంచినీటి సమస్య తలెత్తినా తమ సర్పంచ్ దృష్టికి, తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఇప్పటికే గ్రామాల్లో ఎక్కడా మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి పేర్కొన్నారు.

## నిరుపేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

ప్రొద్దుటూరు మార్చి 27 ప్రభాతవార్త

యదు వంశ వృక్షం కువైట్ వారి సహకారంతో వికసిత ఫౌండేషన్ శూలం లక్ష్మీదేవి ఆధ్వర్యంలో కావేటి సుమ, ఆంజనేయులు ద్వితీయ పెళ్లిరోజు సందర్భంగా గురువారం నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శూలం లక్ష్మీదేవి మాట్లాడుతూ పెళ్లి రోజుజలకు పుట్టిన రోజులకు, వర్ధంతుల కార్యక్రమాలలో అన్నదానం, నిత్యాసర సరుకులు పంపిణీ చేయడం లాంటి సేవా కార్యక్రమాలు చేయడం మంచిదని ఆమె పేర్కొన్నారు.



## శ్రీచైతన్య టెక్నోలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే



గ్రాడ్యుయేషన్ నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, మార్చి 27 ప్రభాతవార్త :

పట్టణంలోని మల్లికార్జున సర్కిల్‌లో ఉన్న శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో యూకేజి, ఐదవ తరగతి విద్యార్థులకు గురువారం గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులు యూకేజి, 5వ తరగతి విద్యార్థులకు ప్రమోట్ చేసినందుకు ఈ వేడుకలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఎమర్జెన్సీ ఆసుపత్రి నిర్వాహకులు, వైద్యులు శ్రీధర్‌రెడ్డి, ఏజిఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్‌లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థుల విజయాలను అభినందించారు. ప్రతి విద్యార్థి మొబైల్స్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఏజిఎం సురేష్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ అనేది కళాశాలలో నిర్వహించుకునే కార్యక్రమమైనా ప్రతి విద్యార్థికి గుర్తుండిపోయేలా మన శ్రీచైతన్య టెక్నోలోనే నిర్వహించడం గర్వకారణం అన్నారు. ఇప్పటి వరకు విద్యార్థుల స్థాయి ఆటపాటలతో సాగిపోయిందని రాబోయే రోజుల్లో జ్ఞానాత్మకంగా, నైపుణ్యంతో ముందుకు వెళ్ళాలని కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు. విద్యార్థులు అభివృద్ధిలో ప్రతి తల్లిదండ్రుల కృషి ఎంతో అవసరమని హేమలత అన్నారు. అనంతరం గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు డిప్లొమాలను, సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది. విద్యార్థులు భగవద్గీత పఠనం, నృత్యాలు, నాటకం, ఇతర ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ దివ్య, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జ్ అనూరాధ, గోపినాథ్, మాలిని, సిద్దిక, ఏఓ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయం చేయమని కోరితే సీఐ చేయి చేసుకుంటారా ?

### అడిషనల్ ఎస్పీకి అర్బన్ సిఐపై ఫిర్యాదు

రాజంపేట అర్బన్, మార్చి 27 ప్రభాతవార్త

ఓ కార్మికురాలికి న్యాయం చేయమని కోరితే అవమానించడం హేయమైన చర్య రాజంపేట అడిషనల్ ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే కు రాజంపేట అర్బన్ సిఐపై భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు గురువారం ఫిర్యాదు చేశారు. అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికురాలు క్రిష్ణమ్మ నిర్మాణ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు పని చేసే ప్రదేశంలో పడి తలకు 20 కుట్లు పడ్డాయని ఇంటి యజమానిపై కేసు నమోదు చేయాలని రాజంపేట అర్బన్ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌ను కోరగా భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర పై చెయ్యి చేసుకున్నారని ఎఎస్పీ కి వివరించారు. సిఐ పై పై స్థాయి అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ భవణ నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సికిందర్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజంపేట టౌన్ ఎన్టీఆర్ కాలనీలో కిషోర్ కుమార్ రెడ్డి ఇంటి నిర్మాణ పనులు చేస్తూ కృష్ణమ్మ అనే మహిళా భవన నిర్మాణ కార్మికురాలు భవణం పై నుంచి పడి కడప రిమ్స్ ఆసుపత్రిలో చేరి తలకు బలమైన గాయాలు కావడంతో 20 కుట్లు వేశారని అన్నారు. ఇంటి పనులు చేయిస్తున్న యజమాని భవన భద్రతా ప్రమాణాలు పాటించకుండ ఉండటం వల్లే క్రిష్ణమ్మ పడిపోయిందని భవణం యజమాని పై పోలీసు కేసు నమోదు చేసి క్రిష్ణమ్మ కు న్యాయం చేయమని సిఐ ని కలిసిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర పై సిఐ బండ బూతులు తిడుతూ చేయి చేసుకోవడం హేయమైన చర్య అన్నారు. పై స్థాయి ఉన్నతాధికారులు ఫ్రెండ్లీ పోలీసు అంటూ పత్రికలలో ప్రకటనలు ఇస్తున్నా క్రింది స్థాయిలో అమలు కావడం లేదన్నారు. కార్మికుల తరపున నిలబడి వారి సమస్యలు పరిష్కారం కోసం పనిచేస్తున్న నాయకులను పోలీసు స్టేషన్ లో అవమానించడం సిగ్గు చేటన్నారు. విచారణ చేయకుండా కంప్లైంట్ ఇచ్చిన వారిపై చెయ్యి చేసుకోవడం బండ బూతులు తిడుతూ అవమానించడం సిఐ మానుకోవాలని కోరారు. ,సిఐ తీరును నిరసిస్తూ ఏఐటీయూసీ భవణ నిర్మాణ కార్మిక సంఘం ఇతర సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం రాజంపేట లో జరిగే ధర్నాలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు నరసింహులు, మమ్మద్ హుస్సేన్ నాగేశ్వరరావు, రమణ, వెంకట సుబ్బయ్య . మల్లికార్జున. రాజు జమాల్ .సురేష్ .వెంకటేశు . జె వెంకటేశు. కేశవ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా గంగమ్మ తల్లి జాతర

వాల్మీకిపురం మార్చి 27 ప్రభాతవార్త:



బోనాలు తీసుకెళ్తున్న దృశ్యం

మండలంలోని చింతపర్తి బాహుదా నది తీరన వెలసిన శ్రీ గుంటి గంగమ్మ జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గురువారం అమ్మవారికి దీలుబోణాల సమర్పణ కార్యక్రమం జరిగింది. ఉదయం నుంచి గ్రామంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో దీలుబోణాలను నెత్తికెత్తుకుని మంగళవాయిద్యాల నడుమ గ్రామ వీధుల్లో ఊరేగింపుగా ఆలయం వద్దకు వెళ్లి అక్కడ అమ్మవారికి దీలుబోణాలు సమర్పించుకున్నారు. జాతర సందర్భంగా గ్రామస్థులు పెద్దఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రాత్రి అమ్మవారు పుష్పపల్లకిని అధిరోహించి గ్రామ పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు చింతపర్తి గ్రామ ప్రజలే కాకుండా పరిసర గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయపరిసరాలన్నీ భక్తులరద్దీతో నిండిపోయింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి పొంగళ్లు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు బాబురెడ్డి, సుధాకర్రెడ్డి, గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రిక లు ఆవిష్కరణ

వాల్మీకిపురం, మార్చి 27 ప్రభాతవార్త:



తితిదే ఆధ్వర్యంలోని శ్రీ పట్టాభి రాముడి వార్షిక బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ మాసం 3వ తేది నుంచి 11వ తేదీ వరకు అంగరంగ వైభవంగా తితిదే నిర్వహించనున్నట్లు ఆలయాధికారి కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆలయంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించి, పోస్టర్లు, కరపత్రాలను ఆలయ సిబ్బంది, అర్చకులతో కలిసి ఆయన విడుదల చేశారు. అనంతరం ఈవో మాట్లాడుతూ తొమ్మిరోజుల పాటు వాహనసేవలు నిర్వహించేందుకు ఇప్పటికే ఏర్పాట్లుపూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాషికాచార్యులు, శ్రీనాస్వామి, సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.